305501 305320

మీ వ్యాపారాభివృద్ధికి
ఉత్తమ సాధనం
ఆంధ్రపత్రిక
మీ ప్రకటనలివ్వండి!
లాభం పొందండి!

హైదరాబాదు ఎడిషన్
సదయం
శనివారం
23-12-1979
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 60
సంచిక : 261
పుటలు : 10
వెల : 40 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	విదేశాలు వ్యా. కు. వ్యా. రూ. పై.	రూ. పై.
3 నెలలకు	8-75	10-40
6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	39-00	41-60

లోక్‌దళ్‌తో సీట్ల సర్దుబాటే తప్ప పొత్తు లేదు: అర్స్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 22: లోక్‌దల్‌తో తమ పార్టీకి సర్దుబాటేతప్ప పొత్తు అంటూ లేదని ఎన్నికల అనంతరం ప్రధానపదవి విషయంలో వారికి నిలాంటిమా యువజనేతర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దేవరాజ అర్స్ అన్నారు.

గోపాల్ గంజిలోను, బరిస్వాలో జరిగిన ఉపఎన్నికలలోను, యుక్కడ నిర్వహించిన సమావేశంలోను మాట్లాడుతూ ఆయన ఇంకా అన్నారు: "ఇప్పుడు లోక్‌దల్‌తో మాకు పొత్తులేదు. ఎన్నికలయ్యాక ఎన్నికలలో సీటు పంపకం చేస్తున్నాం. ఎన్నికల అనంతరం కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు విషయానికి వస్తే మా పార్టీ యువజేమ మాట యువపడు. ఇప్పుడైతే ఏ పార్టీకి పూర్తి మెజారిటీ లేదు. అందువల్ల ఇదంతా రుజువు చేస్తుందనేందుకు అయిదేళ్ళు మా పార్టీ గెలుచుకుంటుంది.

జనతా పార్టీ ఎలాగు పార్టీ, ఇందిరా కాంగ్రెస్ నియంతృత్వపార్టీ. జగజీవన్ ప్రభుత్వం పతనం రాజకీయ ప్రయోజనం కలుగుతుంది. మరి కలహాలు, నేరాలు, పారిశ్రమికులపై అత్యాచారాలు పెచ్చుపెరిగాయి.

ఎన్నికలలో జనతా పార్టీలో కలసి పోటీచేసిన ప్రధానాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఢిల్లీకి లేదా వెళ్లిన తరువాత మేము తీస్తాను.

చిక్కమగళూరులో శ్రీమతి గాంధి గెలిచేందుకు తొడ్పడిన నేను యిప్పుడు అమె నిరోధిని అయ్యాను. అమెపై పోటీ చేసిన శ్రీ వీరేంద్ర పాటిల్ యిప్పుడు అమె స్నేహితుడయ్యారు. 11 ఏండ్ల పాలనలో శ్రీమతి గాంధి దళిత ప్రజలకు చెప్పుకోదగినంతగా ఏమీ మేలుచేయలేకపోయారు. పేదల సమస్య లేమీ పరిష్కరించ లేకపోయారు. ఇప్పుడు అమె తిరిగి అధికారానికి వస్తే పేదల అభీష్టాలు తీరుస్తారనే గ్యారంటీ ఏముంది? అమె, అమె కుమారుని ప్రతిష్ఠను పెంచ కోడంలోనే శ్రీమతి గాంధీకి ఆసక్తి. శ్రీ సంజయ్‌కి వోటు వేసి ఫాసిజం తెస్తారో, ఆయనను తిరస్కరించి సోషలిజం తెస్తారో ప్రజలు నిర్ణయించు కోవాలి.

నా చల్లనే శ్రీమతి గాంధి పార్టీ అధ్యక్షురాలయ్యారు.

రామ్ వ్యాఖ్య

శ్రీ చరణ్‌సింగ్ మళ్లీ ప్రధానిగా చేస్తారని తమ పార్టీ హోమీ యువజేలేదని శ్రీ అర్స్ జనతా పార్టీతో ఎంచి అనగానూ కుదుర్చుకోవడానికి తమ పార్టీ సుముఖంగా వుందని కేంద్రమంత్రి అయిన కాంగ్రెసు నాయకుడు దా: కరణ్‌సింగ్ యిటీలో చేసిన ప్రకటనలు చాలా తెలివైనవని శ్రీ రాం వర్ణించారు.

ఇందిరకు తప్పిన ప్రమాదం

అల్వా, డిసెంబరు 22: శ్రీమతి ఇందిరాగాంధికి నేడుపెంట్రుకు నాపిలో ప్రమాదం తప్పింది. ఆమె హెలికాప్టర్ సిరట్‌లో పైకిలేచేటప్పుడు దానికి చెక్కిన కలాకం తాని ప్రొపెల్లర్‌గా నిర్మాణకుంది. పైలటు చాలా జాగ్రత్తగా దానిని భూమిపైకి దింపాడు. సదస అమె తన పర్యటనకు తిరుగులో సాగించారు.

హెలికాప్టర్ తెబ్బతిన్నందున శ్రీమతి గాంధి హరియాణా, సిలాచుల్, సభలు రద్దు చేయవలసి వచ్చింది. (వా. సు.)

కాంగ్రెస్‌కు యద్దతు కొనసాగుతుంది: చరణ్‌సింగ్

చండీగఢ్, డిసెంబరు 22: లోక్‌దల్‌తోపొత్తుకు విరుద్ధంగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవరాజ అర్స్ ప్రకటన చేసినప్పటికి కేంద్రంలో ఉభయ పార్టీల ఏర్పాటు ప్రభుత్వం కొనసాగుతుందని లోక్‌దల్ అధ్యక్షుడు, ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ నేడు స్పష్టం చేశారు.

ఎన్నికల అనంతరం శ్రీ చరణ్‌సింగ్ నాయకత్వానికి తమ పార్టీ కట్టుబడిలేదని శ్రీ అర్స్ నిన్న పాటాలో చెప్పారు.

ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థులకు మద్దతు విషయంలో లోక్‌దల్ ఇచ్చిన వాగ్దానాని నిలబెట్టుకుంటుందని కూడా శ్రీ చరణ్‌సింగ్ 'కోటాలో విలేకరులతో మాట్లాడుతూ ప్రకటించారు.

శ్రీ అర్స్ ప్రకటనవల్ల ప్రభుత్వంలో కాంగ్రెస్ ఉనికి అర్థ రహితం కాదా అని విలేకరులు శ్రీ చరణ్‌సింగ్‌ను ప్రశ్నించారు. "ఇందులో వచ్చిన సమస్య లేమీ లేదు. ఎన్నికలకు ఇంకా పటుమని పది రోజులు లేవు' అని ప్రధాని అన్నారు.

లోక్‌దల్‌తో ఒక వంక పొత్తు పెట్టుకుంటూనే, తమకు తెలియకుండా జనతా నాయకుడుకూడా శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తోకాంగ్రెస్ నాయకులు చర్చలు జరిపేవంటకు శ్రీ చరణ్‌సింగ్ అసంతృప్తి నెలకొంచారు. వారితో చేతులు కలిపే స్థితిలో లేదని శ్రీ రామ్ కాంగ్రెస్ (యు) నాయకులతో చెప్పిన అనంతరమే ఈ మంతనాలు మరిగినేటు తెలుస్తున్నది అని ఆయన అనారు.

శ్రీ అర్స్ చెప్పినది ఏమిటో పరిశీలించిన తర్వాత తమ వివరమైన సమాధానం ఇస్తానని ఆ తరాత శ్రీ చరణ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

లోక్‌దల్‌తో కలసి పనిచేసి ఎన్నికల ప్రణాళిక ప్రకటించాలని, ఒకే వారు కిత్తం లంగీకరించాలి, వీలైతే ఒకేగుర్తుపై

(2 వ పేజీ చూడుడు)

పోలింగ్ ప్రాంతాల్లో శిబిరాల నిషేధం

న్యూఢిల్లీ, డిసెంబరు 22: పోలింగ్ కేంద్రాల వెలుపల వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు శిబిరాలను ఏర్పాటు చేయడాన్ని ఎన్నికల కమిషన్ పూర్తిగా నిషేధించింది.

పోలింగ్ ప్రాంతంలో ఎక్కడైనా వరే అభ్యర్థులు శిబిరాలు పెట్టుకోవడానికి అనుమతించ వద్దని ఎన్నికల సంఘం అన్ని పార మెంటరీ నియోజక వర్గాల లోని రిటర్నింగ్ ఆఫీసరనూ ఆదేశించింది.

ప్రతిఒక్క నియోజక వర్గం నుండి చాలామంది అభ్యర్థులుపోటీ చేస్తున్నందున, వోటరకు గుర్తింపు చీటీలు పంపిణీ చేసేందుకు శిబిరాలు పెట్టడం వల్ల శేధ్యగా, న్యాయంగా, సాఫీగా ఎన్నికలు జరుపడానికి యిబ్బందులు కలుగి వచ్చని ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ లన్నిటికీ లేఖలు వ్రాసింది. శిబిరాలు పెట్టడం వల్ల వోటరకు ఆటంకాలుకూడా కలుగవచ్చునని. అది వివిధ పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణకు దారితీసి, శాంతి భద్రతల సమస్యలు రాత్రత్నవచ్చునని కూడా తెలియజేసింది.

మామూలుగా వోటరకు ఇవ్వడానికి అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు గుర్తింపు చీటు లంపిస్తారని, కనుక శిబిరాలు ఏర్పాటు చేయు వలసిన అవసరం లేదని, శిబిరాలు పెట్టడం వలన అభ్యర్థులకు, పార్టీలకు అయ్యే ఖర్చులు కూడా పెరుగుతాయని ఎన్నికల సంఘం తెలియజేసింది.

రాజకీయ పార్టీలు శిబిరాలను పెట్టవని, వాటిని తొలగించేందుకు రిటర్నింగ్ ఆఫీసరు సర్యలు తీసుకోవలసిన పరిస్థితి రాకుండా చూస్తాయని అభిప్రాయాన్ని ఎన్నికల సంఘం పేర్కొన్నది.

పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలోపల రాజకీయ పార్టీలు గాని, అభ్యర్థులు గాని వోటరకు గుర్తింపు చీటీలు పంపిణీ చేయడం ప్రవారం క్రిందకు వస్తుంది. కనుక చేటం గుండుకు అనుమతించదు. గుర్తింపు చీటి తెల్లకాగితంగా వుండాలి. దాంపై అభ్యర్థి పేరుగాని, పార్టీ పేరుగాని, అభ్యర్థి ఎన్నికల గుర్తుగాని వుండరాదు. నినాదాలు గాని, పలానావారికి లేదా పార్టీకి వోటు వేయమనే ఉద్బోధలుకూడా వుండరాదు.

వోటరుపేరు, వోటర్ల జాబితాలో ఆయన పేరున్న క్రమసంఖ్య, పోలింగ్ కేంద్రముపేరు, క్రమసంఖ్య, పోలింగ్ తేదీ మాత్రము గుర్తింపుచీటీపై వుండాలి.

దేశానికి సమర్థమైన, సుస్థిర ప్రభుత్వం: జగ్‌జీవన్ వాగ్దానం

న్యూఢిల్లీ, డిసెంబరు 22 జనతాపార్టీకి అధికారం ప్రసాదిస్తే, దేశానికి సుస్థిరత, భద్రత కల్పించాలనదని, ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమస్యలు పరిష్కరించగల సమర్థమైన ప్రభుత్వం అందించగలదని జనతాపార్టీ నాయకుడు శ్రీ జగ్‌జీవన్ రాం ప్రజలకు వాగ్దానం చేశారు.

ఎన్నికల సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ఆకాశవాణిలో వరుసగా చేస్తున్న ప్రసంగాలలో భాగంగా నవివారం రాత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం ప్రసంగం ఏర్పాటైంది. దేశ రాజకీయ వ్యవస్థను సుస్థిరతను సమకూర్చగలది జనతాయేనని తమ పార్టీకే ఓటు చేయాలని శ్రీ రామ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దారిద్ర్యంపై పోరాటంలో, గాంధిజీ, నెహ్రూ కలలు కన్న నూతన భారతాన్ని నిర్మాణ కృషిలో, ఆకలి, రుగ్మతలపై సాగించే సమరంలో, ప్రజలకు జీవితంలో ఒక హుందా కల్పించే ప్రయత్నంలో — జనతాపార్టీకి వోటు వేసి పాలు పంచుకోవాలని ఆయన కోరారు. ఈ లక్ష్యాలు అవిభాజ్యమైనవని కూడా ఆయన అన్నారు.

ఏ ఒక్కవ్యక్తికో గాని, లేదా కేవలం కొందరు వ్యక్తులకు గాని పూర్తి అధికారం కట్టబెట్టడం మానివేయాలనీ ప్రజలు యజమానులు తమ కోసం పని చేస్తారని ఆశించి లితం వుండదు. ఎన్నికల అంటే బానిసలుగా వుండేందుకు ప్రజలకు కొత్త నాయకులను ఎన్నుకోవడం కాదు— అని శ్రీ రామ్ అన్నారు.

ఒట కోసం నేడు మీ దగ్గర చాచే చేయి రేపు మీపై తెబ్బ కొట కుండా జాగరూకతతో మెలగాలని శ్రీ రామ్ కాంగ్రెస్ (ఐ) గురించి అన్నారు.

స్వార ప్రయోజనాల కోసం, ముట ప్రయోజనాల కోసం ఒక వర్గ ప్రయోజనాల కోసం అధికారం కాంక్షిస్తున్న వారికి గాంధి పుట్టిన భూమిని తాకటు పెటలేం —అని ఆయన అన్నారు.

అనేకమంది మా పార్టీలో చేరుతున్నారని పుంటూనే పార్టీని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించారు. కట కట కుని వెళ్ళిపోయారు మా విమర్శకులకు ప్రశ్నిస్తున్నాను—అతర్వాత మా పార్టీ నుంచి పెద్దఎత్తున ఏకాంతరంపులు జరగాయా? ఎలర పార్టీలో నిరంతరంగా ఇది జరగలేదా? అన్నారు శ్రీ రామ్.

అల్పసంఖ్యాకవర్గాలు, బలహీనవర్గాల ప్రజలు దేనికి పోను తమ పార్టీలోకి వచ్చారని రావడం వల పార్టీ బలం పుంజుకున్నారని అంటూ, జనతాపార్టీ ఐక్యంగా వున్నారని, కార్యక్రమాల గురించి గాని, లక్ష్యాల గురించి గాని ఎవరికీ ఎటి బేదాభిప్రాయాలు లేవని ఆయన చెప్పారు.

ఒట కోసం ఏదో ఒక వర్గానికి, కులానికి వాగ్దానాలు చేస్తూ, ప్రలోభనలు చేయరుస్తూ, అధికారాన్ని అంటి పెటు కోవడమే ప్రధాన లక్ష్యంగానున్న ప్రధాని పాలకక్షిలిన ప్రజల సరుపయోగ రోజు రోజుకూ పెరిగి పోతున్నాయని శ్రీ రామ్ విమర్శించారు. రాజకీయ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పుకోవలసి ఉన్నదని ఆయన అన్నారు.



కార్టూన్

"ఎన్నికల్లో వాళ్లిద్దరిదీ ముఖాముఖి పోటీ."

జనతా పార్టీతో అర్స్ కాంగ్రెస్ పొత్తు తప్పదు: చంద్రశేఖర్

బొంబాయి, డిసెంబరు 22: రోజులు గడుస్తున్న కొద్దీ ప్రధానమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను మరెందరో వదిలేసి వెళ్లిపోవడం తథ్యం అని జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

లోకసభ ఎన్నికల్లో లోక్‌దల్‌తో సీట్ల సర్దుబాటు మాత్రమే తమపార్టీ పెట్టుకుంటదని, భవిష్యత్‌లో ప్రధాని పదవిగురించి పిలాంటి ఒప్పందానికి తాము రాలేదని కాంగ్రెస్ (యు) అధ్యక్షుడు శ్రీ దేవరాజ అర్సు అన్నట్లు వచ్చిన వార్తలపై శ్రీ చంద్రశేఖర్ ఈ విధంగా వ్యాఖ్యానించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నియంతృత్వాన్ని వ్యతిరేకించేవారు ఒక వంక, శ్రీమతి గాంధీని బలపరిచే వారు మరో వంక ముందు ముందు పరిణామం పనీకృతం కాగలదని ఆయన జోస్యం చెప్పారు.

కాంగ్రెస్ (యు), సి. పి. ఎం. తదితర నియంతృత్వ వ్యతిరేక పక్షాలు చివరకు జనతా పార్టీతో పొత్తు పెటు కోవడం తప్పదని అన్నారు.

హిందూస్తాన్ సమాచార్ ఇలా తెలియచేస్తోంది.

వచ్చే లోకసభ మధ్యంతర ఎన్నికలలో జనతా స్వతంగా మెజారిటీ సంపాదించగలదని, తాను విశ్వసిస్తున్నానని జనతా అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ ప్రకటించారు.

శ్రీ జగ్‌జీవన్‌రాం నాయకత్వంలో సమర్థమైన ప్రభుత్వాన్ని తమ పార్టీ స్థాపించగలదని కూడా ఆయన అన్నారు.

భారత ప్రజలు ఎప్పుడూ ఏదో పార్టీ! పూర్తి మెజారిటీ కలిగించి ప్రభుత్వం స్థాపించడానికి అవకాశ మివ్వరని, కనుక మైనారిటీ ప్రభుత్వ స్థాపన అనే భావనే తప్పని ఆయన అన్నారు.

భారత ప్రజలకు జనతా పార్టీ పట్ల గౌరవం పెరిగిందని, కనుక మెజారిటీ వోట్లు ఇచ్చి ప్రభుత్వ స్థాపనకు అవకాశ మివ్వగలరని ఆయన అన్నారు.

కాంగ్రెస్ అర్స్, లోక్‌దల్ పొత్తు భగ్నం కావలసింది భగ్నమైంది. అని ఆయన ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

శ్రీమతి గాంధీ మోపపు ప్రచారంతో, అరోపణలతో జనతా పార్టీపై ప్రజలు కున్న గౌరవాన్ని తగ్గించజాలదని, కేరళలో గాని, మదెక్కడా గానీ కాంగ్రెస్ (ఐ)తో జనతా పార్టీకి పొత్తు కుదరదని ఆయన అన్నారు.

జనతా పార్టీ దేశ సంపదను దాచి పెట్టిందని శ్రీమతి గాంధి చేసే ఆరోపణ నిరాధారమని జనతాపార్టీ రెండుపూర్ల సంవత్సరాల రికార్డు, రిజర్వు బ్యాంకు బులిటిన్లు సాక్ష్యమిస్తున్నాయని ఆయన అన్నారు.

ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అర్స్‌తో జనతా ఒప్పందం చేసుకుంటుందా? అని ప్రశ్నించగా, మధ్యంతర ఎన్నికల ప్రకటన కాగానే, జనతా, కాంగ్రెస్‌లో సంప్రదింపులు జరిపింటని, కానీ ఎన్నికల పొత్తు కుదురవచ్చునట్లు ఒప్పందం జరుగలేదని ఆయన సమాధానం చెప్పారు. జనతాపార్టీ నియంతృత్వ వ్యతిరేక పక్షాలతో సత్యంగా ఏ పార్టీతోనూ ఒప్పందం చేసుకోదని, ఏ పార్టీ అయినా జనతాను సమర్థించదలచుకుంటే, నిరాకరించదని కూడా ఆయన అన్నారు. కానీ, కాంగ్రెస్ (ఐ)తో మాత్రం ఒప్పందం చేసుకోదని ఆయన అన్నారు.

మహారాష్ట్రలో జనతాపార్టీ ఏ పార్టీతో పన్నా ముఖ్యంగా పోటీ కాంగ్రెసుతో ఒప్పందం చేసుకుంటుందా? అని ప్రశ్నించగా అది స్థానిక నాయకుల విషయమని, వారు ఎవరినైనా ఏ పార్టీవయినా సమర్థించ వచ్చునని ఆయన అన్నారు. స్థానిక నాయకులకు ఈ అధికారాన్ని చాలాకాలం ముందే ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు.

ఆళ్లగడ్డ ఫాక్టరీలో బాంబులు స్వాధీనం

కర్నూలు, డిసెంబరు 22: ఆళ్లగడ్డలో ఒక ఫ్యాక్టరీ ఆవరణలో పెద్ద ఎత్తున నిల్వ చేసిన బాంబులు, మారణాయుధాలు, మందుగుండు సామగ్రి పోలీసులు కనుగొన్నారు.

అదే ఆవరణలో కాంగ్రెస్ (ఐ) ఎన్నికల కార్యాలయం ఉంది. అక్కడ దొరికిన వాటిలో పెద్ద బాంబులు పది, 34 నాటు బాంబులు ఉన్నాయి. ఇంకా వెదుకులాట కొనసాగుతోంది.

బంగారు వేలంపై ఇందిర సవాల్: వాజ్‌పేయి ఖండన

న్యూఢిల్లీ, డిసెంబరు 22: స్మగ్లర్లనుండి స్వాధీనం చేసుకున్న బంగారాన్ని మాత్రమే జనతా ప్రభుత్వం వేలం చేసిందని జనతా పార్టీ నాయకుడు శ్రీ వాజపేయి చేసిన ప్రకటనను కాంగ్రెసు (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి సవాల్ చేశారు.

ఆమె మీరట్ సభలో మాట్లాడుతూ 1962 భారత్—చైనా యుద్ధసమయంలో స్త్రీలు, బలహీన వర్గాలవారు ప్రధాని నిధికి విరాళంగా ఇచ్చిన బంగారు గాజులు, యితర ఆభరణాలను జనతా ప్రభుత్వం వేలంవేసిందని ఆరోపించారు.

ఈ ఆరోపణను శ్రీ వాజపేయి ఖండించారు. శ్రీమతి గాంధి చెప్పే బంగారం ఖజానాలో వుందని, దానిని ఎవరూ తీయలేదని, తీయజాలరని ఆయన చెప్పారు.

జనతా ప్రభుత్వం వేలంవేసిన బంగారం స్మగ్లర్లనుండి స్వాధీనం చేసుకున్నట్టదని, పారిశ్రామికాభివృద్ధికి గాను ఇంకా వలసిన డబ్బు చెల్లించేందుకు ఆ బంగారం వేలం వేయడం జరిగిందన్నారు.

అటు బాంబు పరీక్షణం భారత్ జరుపదని మాజీ ప్రధాని శ్రీ మొరార్జీ ప్రకటన చేసినందుకు ఆయన్నుకూడా శ్రీమతి గాంధి విమర్శించారు.

ఎన్నికల అవతరం శ్రీ రామ్‌ను ప్రధానిగా ఎన్నుకుంటామని జనతా పార్టీ మోసి యివ్వటంపై వ్యాఖ్యానిస్తూ— 1977లో జనతాపార్టీకి పూర్తి మెజారిటీ వచ్చినపుడు ఆయన్ను ప్రధానిగా ఎందుకు ఎన్నుకో లేదని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికంటూ లేకుండానే శ్రీ మొరార్జీని ప్రధానిగా ఎందుకు ఎన్నుకున్నారని శ్రీమతి గాంధి ప్రశ్నించారు.

జనతా తిరిగి అధికారానికి వచ్చే అవకాశాలు లేవుగనుక గనతాపార్టీ శ్రీ రామ్‌ని ప్రధానిగా చేయలేదని, శ్రీమతి గాంధి అన్నారు. తమ ప్రభుత్వ విధానాలను మార్చినందున ప్రపంచంలో దేశ ప్రతిష్ఠ చాలా దిగజారిపోయిందన్నారు. స్త్రీలకు గౌరవ ప్రతిష్ఠ లను కలిగించేందుకు, ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ప్రజలు తమ పార్టీకి వోటు వేయాలని కోరారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 22: ఆంధ్రప్రదేశ్‌లోని కొత్త గూడెంలో సలీనా 30 వేల టన్నుల ఉత్పత్తి స్థోమతగల మాతక ఇనుము ఫ్యాక్టరీని నెలకొల్పుతున్నట్లు ఉక్కు, గనులు బొగ్గు శాఖల ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎస్. బి. ప్రసాద్ చెప్పారు.

ఫాప్సో సమ్మె జనవరి 9 కి వాయిదా

హైదరాబాద్, డిసెంబరు 22: టీచర్ల నిరవధిక సమ్మె జనవరి 9వ తేదీకి వాయిదాపడింది. ఈమేరకు "ఫాప్సో ఫెడరల్ కార్యవర్గ సమావేశం నేడు లుక్కడ తీర్మానించింది.

అయితే ఈనెల 26, 27, 31 తేదీలలో పికెటింగ్ కార్యక్రమాన్ని కొనసాగించవలసింది గాను, తరువాత తమ కోర్కెలను ప్రభుత్వం అంగీకరించేవరకూ కృతనిశ్చయంతో పోరాటాన్ని కొనసాగించవలసిందిగాను "ఫాప్సో తన సభ్యులను ఉద్బోధించింది.

ఈనెల 20 నుండి టీచర్ల నిరవధిక సమ్మెకు పిలుపు నిచ్చింది "ఫాప్సో". యే.

రాష్ట్రంలోని అన్ని కాలేజీలకు, పాఠశాలలకు ఈనెల 20వ తేదీ నుండి జనవరి 7 వరకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించడం బకవిధంగా "లాకవుట్ మ ప్రకటించడమేనని, సమస్యలను పరిష్కరించడానికి బదులు ప్రభుత్వం లూపపని చేసిందని "ఫాప్సో తన తీర్మానంలో విమర్శించింది.

మెదక్ రాయబరేలీలలో త్రిముఖ పోటీలు తప్పని స్థితి

న్యూఢిల్లీ, డిసెంబరు 22: రాయ్‌బరేలీ, మెదక్ నియోజక వర్గాలలో శ్రీమతి ఇందిరాగాంధి, జనతా, లోక్‌దల్ అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీ తప్పని స్థితి నేడు గోచరమైంది. కాంగ్రెస్ (ఐ) అధ్యక్షురాలికి పోటీగా ఒకే అభ్యర్థిని నిలపాలనే రెండు పార్టీలు తమతమ వాదాలకు అంటి పెటుకుని మొండివైఖరి అవలంబించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

ఈ రెండు నియోజక వర్గాల్లోనూ తమ పార్టీల అభ్యర్థులను ఉప సంహరించడానికి జనతాపార్టీ నాయకుడు శ్రీ జగ్జీవన్‌రామ్, లోక్‌దల్ కార్య నిర్వాహక అధ్యక్షుడు శ్రీ రాజనారాయణ అంగీకరించలేదు. తమ అభ్యర్థులను ఉప సంహరించేది లేదని, ఒకరితో ఒకరం పోటీపడుతామని ఇద్దరూ వేరేరుగా విలేకరుల సమావేశాల్లో తెలియచేశారు.

జనతాకు సంబంధించినంత వరకూ ఇక ఈ సమస్యపై చర్చలుండవని, ఇది ఇక్కడితో ముగిసినట్లేనని, రెండు నియోజక వర్గాలలోనూ లోక్‌దల్ తన ఇతర ప్రతిపక్షాలన్నీ జనతా అభ్యర్థులనే బలపరుస్తున్నాయని ఆ పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

చరణ్ డిమాండ్‌పై కేంద్రంలోని ఎ.డి.ఎం.కె. మంత్రుల రాజీనామా

మద్రాస్, డిసెంబరు 22: కేంద్ర ప్రభుత్వంలోని ఇద్దరు ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. మంత్రులు శ్రీ బాలసుబ్రమణియన్, శ్రీమతి సత్యవాణి ముత్తు తమ మంత్రివర్గపులకు రాజీనామా చేశారు.

ఈ యిరువురు చరణ్‌సింగ్ అధ్యక్షతన ఏర్పాటైన సంకీర్ణమంత్రివర్గంలో సభ్యులు.

హఠాత్తుగా ఏర్పాటు చేయబడిన ఒక పత్రికా సమావేశంలో పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ బాల సుబ్రమణియన్ తమ రాజీనామాలను గురించి వెల్లడించారు.

తాము తమ రాజీనామా లేఖను ప్రత్యేక దూతద్వారా ప్రధాని శ్రీ చరణ్ సింగ్‌కు పంపించినట్లు ఆయన వెల్లడించారు.

జనతా నాయకుడు శ్రీ జగ్జీవన్ రాం కేంద్రంలో ఏర్పాటు చేయబోయే ప్రభుత్వాన్ని ఏ. డి. ఎం. కె. బలపరచ గలదని పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించబడినందున తమకూ, శ్రీమతి సత్యవాణి ముత్తుకూ రాజీనామా చేయవలసిందిగా ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ డిమాండ్ చేశారని, అందుమీదట తాము రాజీనామా చేయటం జరిగిందని శ్రీ బాలసుబ్రమణియన్ వెల్లడించారు.

ఏ.డి.ఎం.కే., జనతాపార్టీతో పొత్తు పెట్టుకున్నాలోక్‌దల్‌తోకూడాపొత్తు పెట్టుకోగలదన్న ఆశాభావంతో ప్రధాని చరణ్‌సింగ్ ఎ. డి. ఎం. కె. మంత్రుల రాజీనామాను కోరలేదు. అయితే శ్రీ ఎం. జి. రామచంద్రన్ తమిళనాడులో ఒక సీటు అయినా లోక్‌దల్‌కు యివ్వవలసిందిగా అడిగిన ప్రధానికి ఎ. డి. ఎం. కె. వారంతా మీవారే ముఖ్యంకాదు అని శ్రీ ఎం. జి. ఆర్. సమాధానం యిచ్చారు. అతరువాత ఎ. డి. ఎం. కె. విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికలో జనతాపార్టీకి పూర్తి మద్దతు ప్రకటించబడింది.

రు. 16లక్ష లకు శ్రీమతిగాంధీపై ఢిల్లీ హైకోర్టులో దావా

న్యూఢిల్లీ, డిసెంబరు 22 ఎన్నికల పర్యటనకు గాను 1977 లో ఐ. ఏ. ఎస్. విమానాలను ఉపయోగించినందుకు శ్రీమతి ఇందిరా గాంధి సుంచి రు. 16 లక్షలు రాబట్టేందుకు ఢిల్లీ హైకోర్టులో భారత ప్రభుత్వం సూటు దాఖలు చేసింది.

రక్షణ శాఖ కార్యదర్శి ఈ సూటు దాఖలు చేశారు. ఎన్నికలు ఈ సొమ్ము చెల్లించనవి నోటీసులు పంపినా ఆమె ఆ మొత్తం చెల్లించ లేదని అందులో తెలియచేశారు. నవంబరు 14న పంపిన నోటీసుకు సమాధానం కూడా ఇవ్వలేదన్నారు. శ్రీమతి గాంధీ, ఆమెతో ఈ విమానాలో ప్రయాణం చేసిన అధికారులు విమానం చార్జీల క్రింద చెల్లించాల్సిన రు. 11. 77 లక్షలుకాక, దానిపై వడ్డీ క్రింద మరో రు. 3.90 లక్షలు ఆమె చెల్లించాల్సి ఉంటుంది. 1977 ఫిబ్రవరి 17, మార్చి 18 మధ్యకాలం ఆమె ఈ విమానాల్లో ప్రయాణించినందుకు గాను ఈ ఖర్చులు ఇవ్వకోవాల్సి ఉంది. శ్రీమతి గాంధీయే ఈ సొమ్ము చెల్లించాలని, ఈ సూటు క్రింద కోర్టు ఖర్చులు 12 శాతం వడ్డీతో సహా రు. 15,66,674. 12 ఆమెనుంచి వసూలు చేయడానికి కోర్టు డిక్రీ ఇవ్వాలని కోరబడింది.

SEA RECORDS
దాసరి నారాయణరావు
వినోదసంధ్య
నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు
నటిస్తున్న, ఎబిరామాలు సమర్పణ
మ్యూజిక్ మంటర్ టైనర్
భక్తిరసస్ఫురణల్ చక్రవర్తి సంగీతం
ఎస్.జి.ఎ రికార్డులతో వినండి.
నిర్మాత: సైదులుబాబు
ఎస్.జి.ఎ. రికార్డు
160 నాంపల్లి స్టేషన్ రోడ్డు
హైదరాబాద్-500004

భట్‌నగర్ అవార్డు

హైదరాబాదు, డిసెంబరు 22: హైదరాబాద్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ గోవర్ధన్ మెహతా, తాతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చిలో పని చేస్తున్న ప్రొఫెసర్ గిరీష్ గోవిల్ కలసి కెమికల్ సైన్స్‌లో 1978కి సంబంధించిన శాంతి స్వరూప్ భట్‌నగర్ బహుమతి పంచుకున్నారు.

1978—79 సంవత్సరాలకు సంబంధించిన ఈ భట్‌నగర్ అవార్డులు 18 మంది శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులకు దక్కాయి. ఈ అవార్డుక్రింద రు. 20 వేలు యిస్తారు.

షిల్లాంగ్‌లో కర్ఫ్యూ: సైన్యం రాక

షిల్లాంగ్, డిసెంబరు 22: నగరంలోని రూపాలి ప్రాంతంలో రెండు భాషా వర్గాల మధ్య దొమ్మాని అణచి వేయడానికి సైన్యం రంగంలోకి దిగింది. అంతకు ముందు పోలీసు కాల్పులు జరిగాయి. దోపిడీలు, గృహదాహాలు సాగాయి. నగరం పరిసరాలలో 5 కి.మీ. వరకు గల ప్రాంతంలో నిరవధిక కర్ఫ్యూ విధించారు.

కేంద్ర రిజర్వు పోలీసు దళాలు పిలిపించబడ్డాయి. పౌర రక్షణ, అగ్నిమాపక దళాలకు కూడా ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

ఈ దొమ్మిలో ఇద్దరు మరణించారు. 40 మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రిలో చేర్చారు. నగరంలో పోలీసు, సి.ఆర్.పి. బలగాలు గస్తీ తిరుగుతున్నాయి. దుకాణాలు, ఇండ్లనుంచి చెలరేగిన మంటల వార్తలనికి అగ్ని మాపక దళం హుటా హుటిన పరుగెత్తింది.

భట్‌నగర్ అవార్డు

హైదరాబాదు, డిసెంబర

అర్స్ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రామ్‌పధానిజాతారా? పి.వి.ప్రశ్న

(సకీయ విలేఖరి)

హనుమకొండ, డిసెంబర్ 22:

అర్స్ కాంగ్రెస్ అభ్యర్థికి వోటు వేస్తే, అది శ్రీ చరన్‌సింగ్‌కు గాక, శ్రీ జగ్‌జీవన్ రామ్‌కు ఎలా దక్కుతుందని, కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, హనుమకొండ లోక్‌సభ సభ్యునికి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ పి.వి. నరసింహారావు సూటిగా ప్రశ్నించారు. శ్రీ చరన్‌సింగ్ పార్టీ పీఠాంచించిందని నలనే జనతాపార్టీ ప్రభుత్వం పతనమయిందని, కాగా శ్రీ చరన్‌సింగ్ నాయకత్వానగల అవధర్మ ప్రభుత్వంలో భాగస్వాములుగావున్న అర్స్ కాంగ్రెస్ అభ్యర్థులకు ఈ ఎన్నికలో విజయం పొందితే, వారి వోటు శ్రీ జగ్‌జీవన్ రామ్‌కు ఉపయోగపడుతుందని చేసే ప్రచారం ప్రజలను పక్కదోవ పట్టేటట్టి శ్రీ నరసింహారావు స్పష్టం చేశారు.

హనుమకొండ నమితి కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు, పట్టణాల సమావేశంలో శ్రీ నరసింహారావు ప్రసంగిస్తూ, రెండుమార్లు మంత్రులు జనతా ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు చేసేయలేకపోయిందని, కీలకాంశాలలో పరిష్కారం లేకపోయిందని, 30 నిల కాంగ్రెస్ పాలనలో దేశానికి సమకూరిన కీర్తి ప్రతిష్ఠలను వారు బూడిదపాలు చేశారని అన్నారు.

కొత్తగా కాంగ్రెస్ (ఐ) పక్షం కిందకు వచ్చిన వారినందరికీ శ్రీ నరసింహారావు హార్దికంగా స్వాగతం చెప్పారు.

పక్షకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ కాదర్ అధ్యక్షత వహించారు.

శ్రీ నరసింహారావు తమ ప్రసంగం కొనసాగిస్తూ, దేశంలో మనిన ప్రభుత్వానికి సాపేక్షంగల శక్తి శ్రీమతి ఇందిరా గాంధీకి మాత్రమే కలదని అన్నారు. పేద ప్రజలకు, బలహీనవర్గాలకు కార్యక్రమాలు అమలు చేయగల ధైర్యం, సామర్థ్యం శ్రీమతిగాంధికి కలవనే విశ్వాసం బలపడుతుందని అన్నారు.

వరంగల్‌కు 1981 మార్చి నాటికల్లా పోచంపాడు జలాలు సరఫరా కాగలవని, అంతే గాక సేద్యపు అవసరాలు తీర్చేందుకు కూడా వీటిని సరఫరా చేస్తామని శ్రీ హయగ్రీవాచారి హామీ ఇచ్చారు. జిల్లాలో వివిధ పార్టీలనుండి ఎడతెగని తేకుండా నాయకులు, కార్యకర్తలు చేరడం, హనుమకొండ, వరంగల్ నియోజక వర్గాలలో కాంగ్రెస్ (ఐ) విజయం దుందుభి మోగిస్తుందనడానికి తార్కాణమని అన్నారు. ఈ ఎన్నికలు పంచాయతీరాజ సంస్థలలో కాంగ్రెస్ (ఐ) విజయానికి సోపానం కాగలవని, అందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన అన్నారు.

శ్రీయుతులు జలీల్ పాషా, బందారు నాగభూషణరావు, మాచర జగన్నాథం (ఎం. ఎల్. ఎ.) అడపాల సత్యనారాయణ బి. జనార్దనరెడ్డి (జిలా పరిషత్ మాజీ అధ్యక్షులు) ప్రభృతులు ప్రసంగించారు.

కరీంనగర్ జిల్లాలో 7 కొత్త తాలూకాల ఏర్పాటు

కరీంనగర్, డిసెంబరు 22:

కరీంనగర్ జిల్లాలో ఇప్పుడున్న ఏడు తాలూకాలకు తోడు మరో ఏడు కొత్త తాలూకాలు ఏర్పాటయినవి.

పంచాయితీ సమితులు, తాలూకాల పరిపాలనల ఏకీకరణలో భాగంగా హుస్నాబాదు, గంగాధర, జీడీపల్లి, మల్యాల, మేడిపల్లి, మల్లాపూర్, మహదేవపూర్ సమితి కేంద్రాలు తాలూకాలుగా ఏర్పాటయినవి.

హుస్నాబాదు తాలూకాలో హుస్నాబాదు, ఇందుర్తి, కోహెడ పిర్కాలోని గ్రామాలుంటాయి.

గంగాధర కేంద్రంగా ఏర్పడే తాలూకాలో కొత్తపల్లి, రామడుగు, కరీంనగర్ పిర్కాలోని గ్రామాలు చేర్చబడినవి.

జీడీపల్లి తాలూకాలో ఎలిగేడు, పెద్దపల్లి, ఎలకతుర్తి, సంగెం పిర్కాలోని గ్రామాలున్నాయి.

మల్యాల కేంద్రంగా ఏర్పడే తాలూకాలో మల్యాల, బుగ్గారం, గొల్లపల్లి పిర్కాలోని గ్రామాలు చేర్చబడినవి.

మేడిపల్లి తాలూకాలో మేడిపల్లి, వెలగటూరు, కోరట్ల పిర్కాలోని గ్రామాలు చేర్చబడినవి.

మల్లాపూర్ కేంద్రంగా ఏర్పడే తాలూకాలో మల్లాపూర్, కథలాపూర్, మేడిపల్లి, పెద్దపల్లి, వెల్గటూర్ పిర్కాలోని గ్రామాలు చేర్చబడినవి.

మహదేవపూర్ కేంద్రంగా ఏర్పడే తాలూకాలో దామెరకుంట, మహదేవపూర్, చింతకాని పిర్కాలోని గ్రామాలు ఉన్నాయి. (హి.వ.)

శనివారం రేసుల ఫలితాలు

హైదరాబాద్, డిసెంబరు 22:

నేడిక్కడ జరిగిన రేసుల ఫలితాలు :—

1వ రేసు :—1. నవ్స్ గ్లోరీ—మెకాన్, 2. అరామిస్—లియోనార్డ్, 3. మెజిక్ బారూమ్—కరన్.

విన్ : రు. 19, ప్లేస్‌లు రు. 11 రు. 13, షో రు. 1009, కీ : రు. 35.

2వ రేసు:— 1. రస్తా ఫారియన్—మెకాన్, 2. ప్లైవలెస్‌పోలి—కరన్. 3. ప్యాపిస్టవర్—మస్సా.

విన్ : రు. 20. ప్లేస్‌లు రు. 5. రు. 5, షో : రు. 31, కీ : రు.6.

3వ రేసు:— 1. కింగ్ ఆఫ్ రూల్స్—విశ్వనాథ్, 2. విత్ ఫోర్స్—గౌస్‌ఖాన్, 3. మండర్ బన్స్—ముబారక్.

విన్ : రు. 24, ప్లేస్‌లు రు. 9, రు. 11, రు. 23, షో : రు. 58, కీ : రు. 33.

4వ రేసు:— 1. పంజాచే బిల్లీ—దీపక్, 2. వాటీజుడిట్—కరన్, 3.సిల్వర్ లెజెండ్—లామా.

విన్ : రు. 9, ప్లేస్‌లు రు. 6, రు. 4, రు. 14, షో : రు. 23, కీ : రు. 9.

5వ రేసు :— 1. మిరాకిల్ చిప్—దీపక్, 2. అంబర్‌రాక్—మెకాన్, 3. రెడ్ చీప్‌టన్—మస్సా.

విన్ : రు. 20. ప్లేస్‌లు రు.8, రు. 9, షో : రు.123. కీ : రు.42.

6వరేసు :— 1. జీనియస్—మెకాన్ 2. సీతామహాలక్ష్మి—అసద్, 3. మాజిక్ లవ్—కరన్.

విన్ : రు. 15, ప్లేస్‌లు రు. 7, రు. 6, రు. 8, షో : రు. 38, కీ : రు. 22.

7వ రేసు :—1. ప్యూర్ క్లాస్—సరీంకీ 2. ఆఫ్రికన్ సార్—అహ్మద్, 3. సీశాండ్—మెకాన్.

విన్ : రు. 9, ప్లేస్‌లు రు.6, రు.8, రు. 6, షో : రు. 146, కీ: రు.136 జాక్‌పాట్: రు. 1737 (టిక్కెట్లు 45.)

జాక్‌పాట్‌కన్సోలేషన్ :రు.146(టికెట్లు 228)

టిబుల్ : రు.365 (టిక్కెట్లు 178)

మొదటి తవాలా రు.104, (టికెట్లు 160)

రెండవ తవారా :రు.155 (టికెట్లు 101)

మూడవ తవాలా: రు.464 (టికెట్లు 24)

ఇం.కాం. నుండి హుస్సేన్ బహిష్కరణ

కర్నూలు, డిసెంబరు 22:

కర్నూలు పట్టణ కాంగ్రెసు (ఐ) పక్ష సమావేశం శ్రీ ఎం. సి. మధుసూదన్ అధ్యక్షతన జరిగింది. అసమ్మతివాదులు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినట్లయితే వారిపై కఠిన చర్య తీసుకుంటామని ఈ సమావేశం హెచ్చరిక చేసింది.

పార్టీ అధికార అభ్యర్థి శ్రీ కె. విజయభాస్కర రెడ్డిపై పోటీ చేస్తున్న శ్రీ గులాం హుస్సేన్‌ను పార్టీ నుండి బహిష్కరిస్తూ ఈ సమావేశం తీర్మానించింది. శ్రీ విజయ భాస్కర రెడ్డికి పూర్తి మద్దతు ప్రకటించింది. కార్యదర్శి శ్రీ జి. సత్యనారాయణ సమావేశంలో ప్రసంగించారు.

సభలు-సమావేశాలు

ప్రజారోగ్య, మున్సిపల్ ఇంజనీర్ల సంఘం వార్షిక సమావేశం ఖైరతాబాద్ సాయంత్రం 4—30 గంటలకు ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో జరుగుతుంది.

ఈ నెల 24 న జంట నగరాలలో ఆస్పత్రుల బంద్

హైదరాబాద్, డిసెంబరు 22 :

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపును పురస్కరించుకొని జంట నగరాలలోని డాక్టర్లు ఈ నెల 24న బంద్ పాటించాలని ఈ అసోసియేషన్ నగర శాఖ అధ్యక్షుడు డా: ఆర్. ఎం. సాబూ ఒక ప్రకటనలో కోరారు. డాక్టర్ల సమ్మెకు సంఘీభావంగా క్లినిక్‌లు, నర్సింగ్‌హోమ్‌లు ఆస్పత్రులను మూసి వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంటే, ఆస్పత్రులలో చేరిన ఎమర్జన్సీ కేసులను మాదాలని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధికి తులాభారం

చండీగర్, డిసెంబరు 22

పంజాబులో ఫరీద్‌కోట జిల్లాలో నిహ్దార్ బహాయి కాంగ్రెసు (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధికి వారాలలో తులాభారం జరిపారు. ఆమె తమ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడానికి వెళ్లారు.

టాంకరు ప్రమాదంలో ఇద్దరు మృతి: 4 గురికి గాయాలు

చిత్తూరు, డిసెంబరు 22:

ఇక్కడికి దగ్గరలోని ఇరువురం పరిధిలో రోడ్డుపక్క కూర్చున్న ఒక గుంపుపైగా టాంకరు పడడంవల్ల ఇద్దరువ్యక్తులు చనిపోయారు. మరో 4 గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఈ టాంకరు శ్రీరోడు నుండి హైదరాబాదు వస్తోంది. డ్రైవరుని చిత్తూరు తాలూకా పోలీసులు అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గాంధేయవాదులమనిచెబుతూనే జాతిపితపై అభాండాలు: ఇందిర

హనుమకొండ, డిసెంబరు 22:

గాంధీయులమని చెప్పుకుంటూ జాతిపిత పైనే అభాండాలు మోపుతున్న రాజకీయ వాదులను శ్రీమతి ఇందిరాగాంధి నిశితంగా విమర్శించారు.

యు. పి. పర్యటనలో తొలి రోజు బహిరంగ సభలో మాటాడుతూ, గాంధి, నెహ్రూల పేరును సంకుచిత రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. శ్రీ చరన్ సింగ్ ఇటీవల గాంధి, నెహ్రూలపై చేసిన విమర్శలు ప్రస్తావిస్తూ, నెహ్రూకు ప్రధానిగా చేయడంలో గాంధిజీ బాధ్యత ఏమీ లేదని గాంధిజీయే తమకు చెప్పినట్లు వెల్లడించారు. భారత ప్రజలే మహాత్ముని అతయ సాధకులు గాను నెహ్రూకు ఆ బాధ్యత అప్పగించినట్లు గాంధిజీ వివరం చేశారని చెప్పారు.

జనతా, లోక్‌దళ్‌లు రెండూ ఒకే రకం శక్తులుగల పక్షులని, వాటికి సూత్రాలు అంటూ లేవని అన్నారు. ఆరిక వ్యవసాయానికి వారే కారకులని నిందించారు. ఎగుమతులకు పడిపోయాయని, పారిశ్రామికోత్పత్తి తగ్గిపోయిందని, చమురు రాహిత్యం పెచ్చుమీరిపోయిందని చెప్పారు. వచ్చే ఎన్నికలలో పోటీ ప్రధానంగా జనతా, లోక్‌దళ్, కాంగ్రెసు (ఐ) పార్టీల మధ్యనేనని వివరించారు. జనతా, ఆర్. ఎస్. ఎస్. బహిరంగంలో నిండివున్నదని, ఒకనాడు వీరు దేశస్వాతంత్ర్య సిద్ధికై వ్యతిరేకులని, హరిజన దళితవర్గాలను వీరు పట్టించుకోలేని అన్నారు.

చరణ్ వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

ఎన్నికలో పోటీ చేయాలని కాంగ్రెస్‌పార్టీ యోచనగా బెంగుళూరు ఎ.ఐ.సి.సి. సమావేశంలో నిర్ణయించుకున్నదని శ్రీ చరన్ సింగ్ గుర్తు చేశారు.

తన నిర్ణయాన్ని తిరిగి సమీక్షించుకునే హక్కు కాంగ్రెస్‌కు ఉంది. అయితే సమష్టి ఎన్నికల ప్రణాళిక విడుదలకు ఒక అంగీకారం కుదిరిన విషయం గుర్తించుకోవాలి. ఒకటి, రెండు రాష్ట్రాలలో సీట్ల సర్దుబాటుపై విబేధాలున్నా నిర్ణయాన్ని త్రోసివుచ్చడానికి కారణం కన్పడదు అని— శ్రీ చరన్‌సింగ్ అన్నారు.

ఇందిర అరెస్టుకు మొరార్జీ సమ్మతి

శ్రీమతి ఇందిరాగాంధి అరెస్టు మాజీ ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ కూడా ఆమోదించినట్లు ప్రధానమంత్రి శ్రీ చరన్ సింగ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ అరెస్టుకు సంబంధించిన పత్రాలను పరిశీలించి నిర్ణయం చేసినవారు అప్పటి న్యాయశాఖామంత్రి యేనని తెలిపారు. ఈ వ్యవహారంలో ఎప్పటికప్పుడు ఏం జరుగుతున్నదీ అప్పటి ప్రధానమంత్రికి తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.

అరెస్టు సమయంలో ఆమెలో తమకు ఏదో రహస్య ఒప్పందం వున్నదని శ్రీ రాం చేసిన ఆరోపణను శ్రీ చరన్ ఖండించారు. ఇందిరా కాంగ్రెసులో చేరడానికి ఆయన చేసిన ప్రయత్నాలను మరుగుపరచడానికే అలా అసత్యారోపణ చేసినట్లు వివరించారు. అరెస్టు సంగతి శ్రీ జగ్‌జీవన్‌రాంకు తెలిసే వుండాలని సూచించారు.

ఆటోకు నిప్పు: రెచ్చిపోయిన గుంపు చర్య

హైదరాబాదు, డిసెంబరు 22 :

పాతబస్తీ ఇంపీరీ గంజిలో ఆటో ప్రమాదంలో ఒక బాలిక గాయపడటం చూసి రెచ్చిపోయిన గుంపు ఇవాళ ఆ ఆటోకు నిప్పుపెట్టారు.

ప్రక్క సందులోంచి వస్తూన్న ఆ బాలిక ఆటోకు వచ్చి ఢీకొని పడిపోయిందని పోలీసులు చెప్పారు. ఈ సంఘటన గురించి తెలిసి అక్కడికి తాము చేరేలోగానే గుంపు ఆటోకు నిప్పుపెట్టారన్నారు. పోలీసులు ఆ గుంపును చెదరగొట్టారు. అగ్నిమాపక యంత్రంవచ్చి మంటలను ఆర్పివేసింది. గాయపడిన బాలికను ఆసుపత్రిలో చేర్చారు.

సాయుధముఠాచే రు. 85 వేల నగలు పిడీ

హైదరాబాదు, డిసెంబరు 22 :

నల్గొండ జిల్లా కూరెళ గ్రామంలో 15వ తేదీ రాత్రి 25 మంది గల సాయుధ ముఠా ఒకటి రెండు ఇళ్లలో జొరబడి మొత్తం రు. 85 వేల విలువ గల బంగారు, వెండి నగలు, రొక్కం ఎత్తుకుపోయారు. ఆ యిళ్లలోని వారిని కొట్టి, హింసించారు కూడాను.

కర్రలు, కత్తులు, రెండు రివాల్వరు, బేటరీబాంబులతో ఈ ముఠా సుంకరు లక్ష్మీ నరసింహారెడ్డి అనే వారి ఇంటిలో చొరబడి ఆయనను, ఆయన కొడుకులు ఇద్దరిని కొట్టి కర్రులతో గాయపరిచారు. ఇంటిలోని వారందరిని ఒక గదిలో పెట్టి బయట గొళ్ళెం వేసి రు. 40 వేలు విలువ గల బంగారం, వెండి నగలు రొక్కం దోచుకుపోయారు.

అనంతరం వాళ్ళు వెంకటరాజయ్య ఇంటికి వెళ్లి మూసి ఉన్న ఇంటి కిటికీలలో తలుపులపై మూడు నాటుబాంబులు విసిరారు. తర్వాత తలుపు సందులగొట్టి లోపల జొరబడి వెంకటరాజయ్యను, ఆయన కొడుకును కొట్టి కర్రతో గాయపరిచారు. మూడేండ్ల బాలుణ్ణి చంపుతామని బెదిరించి తాళం చెవులు లేకపోవడం చూసి ఇంట్లోని రు. 45 వేలు విలువ గల నగలన్నీ, రొక్కం దోచుకుపోయారు.

ఆర్. టి. సి. కార్గో సర్వీసు

విశాఖపట్నం, డిసెంబరు 20:

నూటపట్ల గ్రామాలనుండి విశాఖపట్నం మార్కెట్టుకి వ్యవసాయోత్పత్తులను చేర్చడానికి రైతుల సహకారం ఆర్.టి.సి. కార్గో సర్వీసు ఒక నెలలో ప్రారంభం కావచ్చని జనరల్ మేనేజరు శ్రీ పి. జహీరుద్దీన్ తెలియజేశారు.

నిజామాబాద్‌లో పత్రభవన్

నిజామాబాద్, డిసెంబరు 22:

స్థానిక బట్టల వర్తక సంఘము: వారి నూతన భవనం "పద్మ భవన్ మ ఆంధ్ర ప్రదేశ్ బట్టల వర్తక సంఘముల సమన్వయ ప్రధానకార్యదర్శి, వైశ్యా బ్యాంకు డైరెక్టర్ శ్రీ సామా వెంకటేశ్వరరావు ఇటీవల ప్రారంభించారు. ఈ సభకు బట్టల వర్తక సంఘ అధ్యక్షులు శ్రీ ముక్కా చంద్రశేఖర్‌గుప్త అధ్యక్షత వహించారు. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పెద్. వర్తమాన నివేదిక చదివారు. భవన నిర్మాణ సంయోజకులు శ్రీ వల్లికొండ సెట్టి, శ్రీ కేసర్‌లాల్, స్థానిక గోపాలకృష్ణ కమిటీ కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు, వర్తక సంఘ కార్యదర్శి శ్రీ శ్యాంసుందర్‌జాజు, కమిటీ సభ్యులు శ్రీ ఎ. కిషన్‌దాస్, మాజీ పెద్దమెంటు సభ్యులు శ్రీ ఎం. రాంగోపాల్‌రెడ్డి, సన్నిహితులు ప్రసంగించారు.

లోటుపాట్ల అధ్యయనసంఘం కన్వీనర్ శ్రీ టి. బాలయ్య సిఫారసులు చదివారు. నిజామాబాద్ బట్టల వర్తక సంఘ కార్యదర్శి శ్రీ ఎ. సుధాకర్, వైశ్యా బ్యాంకు: డివిజనల్ మేనేజర్ శ్రీ డి. రామ్‌మోహనరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భవన నిర్మాణములకు సహకరించిన కార్యకర్తలకు శ్రీ వెంకటేశ్వరరావు సమయోచితంగా అందజేశారు.

విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం

కోదాడ కె. ఆర్. ఎల్. కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం జరిగింది. విద్యార్థి సంఘం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు ఆల్. ఎస్. యు. పి. డి. ఎస్. యు. ఎ. ఐ. యస్. యస్. విద్యార్థులు నినాదాలు చేశారు. డా. జంధ్యాల మహాపాత్రుడు సన్నివేశ్య, శిల్పకళ గురుజాడ మొదలైన మహా మహుల రచనలను సమగ్రంగా వివరించారు. ముఖ్య అతిథి డాక్టరు జి. మల్లారావు పట్టేశారు. ప్రిన్సిపాల్ శ్రీ వై. వెంకటరెడ్డి, విద్యార్థి సంఘం సలహాదారులు శ్రీ ఎం. వెంకటేశ్వరు అతిథులు పాల్గొన్నారు.

(స్వ. వి.)

రొడీషియాపై ఆంక్షలు రద్దు

న్యూయార్క్, డిసెంబరు 22:

రొడీషియాపై 14 ఏళ్ల క్రితం విధించిన ఆంక్షలను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి శుక్రవారం తొలగించింది.

ఈ మేరకు ఆమోదించిన తీర్మానాన్ని 13 సభ్య దేశాలు బలపరచాయి. ఎవరూ వ్యతిరేకంగా ఓటు చేయలేదు. రొడీషియాలో ఆఫ్రికన్ పాలనకు అవసరమైనవన్నీ ఏర్పాటూ జరిగే వరకూ ఆంక్షలు రద్దు చేయరాదని కోరిన సోవియట్ యూనియన్, చెకోస్లోవేకియా వోటింగ్‌లో పాల్గొనలేదు.

భద్రతా మండలి ఆమోదించిన తీర్మానం వల్ల రొడీషియాపై వున్న వాణిజ్యఆంక్షలు తొలగడమే గాక, పొరుగు దేశాలు బాంబియా, మొజాంబిక్‌పై పడిన ఆరిక భారం కూడా తగ్గుతుంది.

రొడీషియాలో స్వతంత్ర ప్రభుత్వం ఏర్పాటుకు జరిగే స్వేచ్ఛాయుత ఎన్నికలకు వీలుగా రొడీషియా ప్రేటియాటిక్ ఫ్రంట్ ప్రభుత్వానికి సాగుతున్న పోరాటం విరమణకు లండన్‌లో జరిగిన అఖిల పక్ష సమావేశం పిలుపు ఇవ్వడంపట్ల భద్రతా మండలి తీర్మానంలో హర్షం వెలిబుచ్చారు.

దక్షిణాఫ్రికాకు, వేరే మరి ఏ ఇతర దేశానికిగాని చెందిన సైనికులు రొడీషియాలో లేకుండా చర్యలు గైకొనాలని రొడీషియాలో ప్రస్తుతం ప్రభుత్వాధికారాన్ని చేపట్టిన బ్రిటన్‌కు తీర్మానం ఆదేశించింది.

రొడీషియాకు, గతంలో రొడీషియా సైనిక చర్యలకు బలి పోయిన పొరుగు దేశాలకు సహాయం చేయాలని తీర్మానం కోరింది.

ప్రేటియాటిక్ ఫ్రంట్‌పైవున్న నిషేధాన్ని రొడీషియా బ్రిటిష్ గవర్నర్ లార్డ్ సోమెస్ శుక్రవారంనాడు రద్దు చేశారు. రొడీషియాలో ఆఫ్రికన్ జాతీయపక్షాలకు ప్రేటియాటిక్ ఫ్రంట్ గెరిలా పోరాటం సడుపుతున్నది.

ఇది ఇలా ఉండగా రొడీషియాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు, సాంతంత్ర్య ప్రదానానికి బ్రిటన్ చేస్తున్న ప్రయత్నాన్ని సోవియట్ విదేశాంగమంత్రి శుక్రవారంనాడు మాస్కోలో పరోక్షంగా విమర్శించారు. వలసపాలనుంచి వాస్తవమైన విముక్తికి, జాతీయ విముక్తి పోరు ఉన్నదని, తమకు ప్రయోజనకరమైన షరతులతో వలస దేశాలు ఆఫ్రికాలో 'సాంతంత్ర్యం ప్రసాదిస్తున్నాయని ఆయన అన్నారు.

వాతావరణ కాలుష్య నివారణకు రాష్ట్రాలసీమ పేపరుమిల్లు చర్యలు

కర్నూలు, డిసెంబరు 22 :

పట్టణంలోని శ్రీ రాయలసీమ పేపర్ మిల్లువల వాతావరణ కాలుష్యం జరుగుతున్నదని, దీనిని గురించి ఒక స్వతంత్ర సంస్థచే పరిశోధన జరిపించాలని పట్టణ పౌర సంఘంచేసిన విజ్ఞప్తికి మిల్లు యాజమాన్యం హర్షం ప్రకటించింది. వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు మిల్లు యాజమాన్యం లక్షరూపాయల చొప్పున పరిశీలించేందుకు, ఇంకా కొత్త విధానం ఏదైనా సూచించేందుకు గాను ఈ ఇండిపెండెంట్ మండలికి సీర జాబితాను సంప్రదించనున్నట్లు మిల్లు యాజమాన్యం కోరింది.

మిల్లునుండి వచ్చే నాయువులో హానికరమైనది ఏదీ లేదని, ప్రజల ఆరోగ్యానికి ఏవిధమైన హాని కలుగదని, ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దని మిల్లు యాజమాన్యం హామీ ఇచ్చింది.

కుటుంబ నియంత్రణ కేంద్ర సిబ్బందికి ఇంక్రిమెంట్

న్యూఢిల్లీ, డిసెంబరు 22 :

ఇద్దరు, లేదా ముగ్గురు పిల్లల తర్వాత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక ప్రత్యేక ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని అరి కళాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమొత్తాని ప్రత్యేక వేతనంగా ఇస్తారు. ఈ ఉద్యోగం లోనూ, ప్రమోషన్‌లోను కూడా ఈమొత్తం లభిస్తుంది. ఈ ప్రత్యేక ఇంక్రిమెంట్‌ను మామూలుఇంక్రిమెంట లొ కలపరు. స్కేల్స్‌లో గరిష్ట మొత్తాలు చేరిన వారికి ఇంతకుపూర్వం లేనుకున్న ఇంక్రిమెంట్ మొత్తాని ప్రత్యేక వేతనంగా ఇస్తారు.

ధర్మ భిక్షంకు వోటు వేయాలని అచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబర్ 22

రాష్ట్రంలో సి. పి. ఐ. ఇతర పార్టీలతో లోక్‌దళ్‌కు ఒప్పందం కుదిరిందని, నల్గొండ నియోజక వర్గానికి సంబంధించి స్వతంత్ర జనపరులు కొందరు నుకళ్లు లేనదీశారని లోక్‌దళ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ బి. అచ్చన్న ఒక ప్రకటనలో తెలియ జేశారు.

నల్గొండ నియోజక వర్గంలో సి. పి. ఐ అభ్యర్థి శ్రీ బి. ధర్మభిక్షంకు వోటు వేయవలసినదిగా ఆయన వోటర్లను కోరారు.

బాల మెజీషియన్ చిరంజీవి కె. గాయత్రి కంజీరానుంచి తుపాకి తీస్తున్న దృశ్యం.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు : వినాయక విజయం—వెంకటేశ్, అజంతా, రామ్‌థియేటర్, శృంగారరాముడు—సుధాకర్,కాపు. శోభన, అల్కా,కమల్. బాటా కాటాక— సుధర్సన్ 70, మీరా, శ్రీమహబుల్ చిత్రాణి, శ్రీదేవి. వదహారేళ్ళ వయసు—కల్పన. రంగూన్ రౌడీ— సుదర్సన్ 35. మంచోగుండెలు—టాబుల్. బ్రతికితెలిస్తే బుల్లోడు—స్వామి. కెప్టెన్ కృష్ణ— బాలాజీ దశతిరిగింది — సాగర్, అంజలి. సీతే రాముడైతే —దీపక్, అలంకార్. యుగంధర్—సంధ్య, రాజ్‌కుమార్. గోరింటాకు—శాంతి. పోకిల్లారాయుడు— బపంత్, అప్సర, సత్య. పేటగాడు—సంగం. నిండుసూరేళ్లు—అసుర్,శాంతి, శ్రీ తిరుపతివేంకటేశ్వరకళ్యాణం—శారద. నిజయలక్ష్మి.

హిందీ: భాస్‌దాన్—విశ్రాంతి, స్కైలైన్ అశా, నటరాజ. దిల్ కాపిరా— రాయల్, సుధా, మంజు. చాహ్ భతిజా— నిమర్వా బాబీ—దిల్‌షాద్. వరాఫత్—క్రిష్ణా. అంకే —అంజు, సర్దార్. నూరీ— మినీ పాలస్. పాపన్ బిహా సుహాగన్— రామకృష్ణ 35. లహూకే దోరంగ్— తారకరామ, డ్రీంలాండ్ సింగపూర్— అశోక్. మేరే మెహబూబ్— అత. డస్ నంబరీ— సనోహర్. మంచేరీ—సన్‌రంగ్. గోర్‌మహల్— జమ్మద్. కైలాస నుజ్జా— రహస్‌మహల్. ఖూన్‌కా బదలా ఖూన్—రీగల్. కాలాపత్తర్—రామకృష్ణ 70. ప్రకాశ్. మిస్టర్ నట్వర్‌లాల్—ప్రకాశ్.

ఇంగ్లీషు : "లవ్ లండ్ లెట్ డై — లిబర్టీ. తోరా తోరా తోరా— రైట్‌హఫ్స్. "థ్రస్ మాస్ టిర్ త్రీ — శ్రీవిజయ 35. ది ఎయిర్‌పోర్ట్ కాపర్ నెమో— సెర్లింగ్. ది గుడ్‌గై గరల్—టివోలి. ది సన్‌షైన్ బాయ్:డ్—ప్లాజా.

ఉదయం సినిమాలు

తెలుగు :— కెప్టెన్ కృష్ణ—శాంతి. ప్రియురాలు—మంజు. దూర తీరింది—సుదర్శన్ 35. వెండిరథం—దీపక్, రాజేశ్వర్. గోరింటాకు—లత. శృంగార రాముడు—నటరాజ. బాటా కాటాక—అజంత. శ్రీరాఘవేంద్ర మహిమ—శ్రీవిజయ 35. దొంగలకు దొంగ—సంధ్య. గంధర్వకన్య—రవిత్. మహల్. సిడి—అంజలి. గుస్తెడు మనసు—సంగం. గాయత్రి— సాగర్. మంచి మనుషులు—బాలాజీ.

హిందీ :— గుడ్డి—నవ్‌రంగ్, వయా దవుస్—లిబర్టీ. తేరే రంగ్‌మేరా—జమ్మద్. మస్కా ఆంగన్—రాయల్.సాంచ్‌కో ఆంచ్ —దిల్‌షాద్. దో చోర్—అశోక్. ఆంఖియా కే జరోకాసే — సంగీత్. జమాన్ —ప్రకాశ్.

తమిళం : మూండ్రు ముడుచు— ప్లాజా సత్య. నిరం మారద పూక్కల్—సంగీత్. కవరి మాన్—ప్రకాశ్.

మలయాళం:— ప్రభు —మినీ పాలస్.

'ఇంకాం'కు తెలంగాణా చేనేత కార్మికుల మద్దతు

హైదరాబాద్, డిసెంబరు 22:

తెలంగాణా చేనేత కార్మికుల సమాఖ్య కార్యవర్గ సమావేశం సమాఖ్య అధ్యక్షుడు శ్రీ డి. వెంకటేశం అధ్యక్షతన ఇక్కడ జరిగింది. లోక్‌సభ ఎన్నికలో కాంగ్రెసు (ఐ) అభ్యర్థులకు వోటు వేయవలసినదిగా సభ్యులను కోరాలని కార్యవర్గం నిర్ణయించింది.

తెలంగాణా ప్రాంతంలో 15 లక్షలమంది చేనేత కార్మికులు ఉన్నారని, వీరందరికి వోటు హక్కు వున్నదని శ్రీ వెంకటేశం చెప్పారు. కేంద్రంలో మనిన ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెసు(ఐ)కిచిత్త ఇవ్వాల్సిన అవసరాని గురించి ఆయన వివరించారు.

లోక్‌దళ్‌లో చేరిక

హైదరాబాదు, డిసెంబరు 22:

గోషామహల్ మండల్ కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు తమ పదవికి రాజీనామా చేసి లోక్‌దళ్‌లో చేరినట్లు ఆయన ప్రకటించారు.

అర్స్ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రామ్‌పధానిజాతారా? పి.వి.ప్రశ్న

(1 వ పేజీ తరువాయి)

పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి గా శ్రీ పి. వి. నరసింహారావు ఇక్కడ మండి పోటీ చేయడం వల్ల ఈ సారివికి ప్రాముఖ్యత వచ్చింది. శ్రీ నరసింహారావు శ్రీమతి గాంధికి అత్యంత సమీపబంధువు విషయం వేరే చెప్పవలసిన అవసరంలేదు. ఇందిరాకాంగ్రెస్ ప్రాదుర్భావం చెందినప్పటి నుండి పార్టీలో శ్రీ నరసింహారావు నిరుపమాన పాత్ర గురించి అందరికీ తెలుసు. రక్షణ లోక్‌సభలో కూడా పాల్గొంటూ వస్తున్న శ్రీ పి. వి. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. పోయిన ఎన్నికలో విజయం సాధించారు.

అప్పటికీ ఇప్పటికీ నియోజకవర్గంలో చెప్పుకోతగిన మార్పులు లేకపోయినప్పటికీ, అప్పుడు జనతాపార్టీ ప్రత్యర్థి శ్రీ పి. వి. నరసింహారావుపై ఓడిపోగా, ఇప్పుడు మిత్రపక్షాలకు చెందిన కాంగ్రెస్ (అర్స్) అభ్యర్థి శ్రీ పెద్దిరెడ్డి జనార్దనరె

అమ్మకము

విజయవాడ 1 టౌన్ పరిధిలో సుమారు 400 చ. గ. స్థలము విక్రయించబడును. వివరములకు: పలగాని వెంకటప్పయ్య, క్రాంతి ప్రింటర్స్ ప్రొప్రైటరుగా, లక్ష్మీటాకీస్ ఎదురు వంటి విజయవాడ—2.

త్వరలో విడుదల!

విజయవంతమైన 13 వ సంయుక్త వారము



రాగం: మాటన్ ప్రసాద్, రాజ, మోహన్‌బాబు మరియు రావి కొండలరావు
మా. 3—15 6—00 9—00
బసంత్ అప్సరా సత్య
హైదరాబాద్ శాలిమార్ అల్కాపురి
31 నిహ సాంకేతిక పిక్చర్ ప్రొడక్షన్
నవ్వు రాయచంద్రపురము
0 గరమండి : విక్రాంతి రోజా ఉ.11.15 గంటలకు ఒక అట గలదు.
శ్రీ కృష్ణ థియేటర్
మహబూబ్‌నగర్
—విక్రమా ఫిలిం రిలీజు.

రేడియో టెక్నాలజీ

90 రోజులలో రేడియో ప్రాక్టిస్టరు కావడానికి నేర్చుకోండి.
S. V. RADIO INSTITUTE
Kavali, Nellore Dt.

అమ్మకము

బ్లాక్ మేకింగ్ కెమేరా 15 × 12″ సైజు లెన్స్, ప్రిజమ్, 2 అల్కాలాయిడ్, 12 × 10″ సైజు 65 స్క్రీన్ అమ్మకమునకు లభించును.
చాముండేశ్వరి ప్రొసెస్
34, మహాలక్ష్మి పిట్, టి. నగర్, మద్రాసు—600017.

సాయంత్రం నేడే చూడండి! నేడే చూడండి!
నేడు 4 ఆటలు ఉ. 11.15 2.30 6.00 9.00
విశాఖలో ఉ. 11.00 2.00 6.00 9.00
విజయవాడలో ఉ. 11.45 2.45 6.45 9.45
కడప మార్కెట్‌లో ఉ. 11.45 2.30 6.00 9.00

సుదర్శన్-70M.M ఎంజర్‌కూల్డ్, హైదరాబాద్ — మీరా కైరతాబాద్ ఎంజర్‌కూల్డ్ — శీష్‌మహల్ అమీర్‌పేట్
చిత్రాంజలి సికింద్రాబాద్ ఒక వారం మాత్రమే — శ్రీదేవి చిలకలగూడ — అజంతా సికింద్రాబాద్ రోజూ ఉదయం 9 గంటలకు.
అజంకార్ నాంపల్లి — నవీన్ వరంగల్ రోజూ ఉదయం ఆటలు మాత్రమే.
అడ్వాన్సు బుకింగ్—అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 నుండి 1 గం. వరకు & సా. 4 నుండి 5 గం. వరకు కలదు.

అన్ని థియేటర్లలో అన్ని ఆటలు హౌస్‌ఫుల్

నేడు 4 ఆటలు — ఉ. 11—15, 2—30, 6—00, & 9—00.
సుధాన్ (ఏ/సి) క్యామ్ (ఏ/సి) అల్కా శోభన కమల్
(ముషీరాబాద్) హైదరాబాద్ (తాళిబండి) (బాలనగర్) (చాదర్‌ఘాట్)
సరోజ్ నేడు ఉ. 10 గంటలకు ఒక ఆట కలదు
రేపటినుండి రోజూ ఉ. 11.15 గంటలకు ఒక ఆట కలదు.
సరోజ్ వరంగల్ — సుందర్ ఖమ్మం — బాలాజీ జగిత్యాల — వెంకటేశ్వర నిర్మల్‌గూడ
విశ్వరూప కాత్రగూడెం — రోజ్ కరీంనగర్ — ఎస్. ఎస్. ఎ. ఏ. విజయవాడ
అడ్వాన్సు బుకింగ్:—సుధాన్‌లో—ఉ. 11 నుండి 1 & సా. 4 నుండి 5.30 గంటలవరకు.

కనబడుటలేదు

నజీర్

నాకుమారుడు నజీర్ 13 సంవత్సరముల వయస్సు గలవాడు 6.9.79 తేదీ నుండి కనబడుటలేదు. సుమారు 4′—9″ ఎత్తు, గోధుమ వర్ణము, రోగము వలన కుడి కాలు బలహీనము, కుడిచేయి సవిచేయడము లేదు. ఉరుదు, తెలుగు మాట్లాడగలడు. నజీర్—ఆటూకీ ఈ దిగువ పేర్కొనుచున్నవారు పోలిన వంటి బహుమానము ఇవ్వగలము.
యస్. జడ్. యస్. ఖాద్రి
డోర్, నెం: 13/194, మునిసిపల్‌కాలనీ—రామచంద్ర నగరు, అనంతపురం—515001

చిత్తూరులో ఆసక్తికరమైన పోటీ

చిత్తూరు లోక్‌సభ స్థానానికి ముక్కోణపు పోటీ జరుగుతుంది. ఈ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా రక్షణమంత్రి లోక్‌సభ సభ్యులు శ్రీ పి. రాజగోపాలనాయుడు, జనతాపార్టీ అభ్యర్థిగా ప్రస్తుత రాజ్యసభ సభ్యులు శ్రీ ఎస్. పి. చెంగల్రాయనాయుడు లోక్‌దళ్ అభ్యర్థిగా మాజీ మంత్రి శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డి పోటీ చేస్తున్నారు.

చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గంలో చిత్తూరు, పలమనేరు, పుంగనూరు, కుప్పం, పీలేరు, చంద్రగిరి, వేపంజేరి శాసనసభ నియోజక వర్గాలు ఉన్నాయి. చిత్తూరు శాసన సభ్యుడు శ్రీ ఎస్. పి. వెంకటేశ్వరచౌదరి, వేపంజేరి శాసన సభ్యుడు శ్రీ బి. ఆర్కుమార్ జనతా పార్టీకి చెందిన వారు.

ఈ లోక్‌సభ నియోజక వర్గంలో గత ఎన్నికల సమయంలో 6,99,218 మంది వోటర్లు ఉండగా ఈసారి ఆ సంఖ్య 7,37,002 కు పెరిగింది. ఈ ఓటర్లలో పురుషులు 3,70,236 మంది, స్త్రీలు 3,66,766 మంది ఉన్నారు.

గత ఎన్నికలలో ఈ స్థానంలో నలుగురు అభ్యర్థులు పోటీ చేశారు. ప్రస్తుతం ఇందిరా కాంగ్రెస్, జనతా అభ్యర్థులుగా పోటీ చేస్తున్నవారు గత ఎన్నికల్లో కూడా పోటీ చేయగా మరొక ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా అప్పుడు రంగంలో ఉన్నారు. అయితే ఇప్పుడు ఇండిపెండెంటుగా ఎవరూ ఈ స్థానానికి పోటీ చేయకపోవడం ఒక విశేషం. అప్పటి ఎన్నికలలో శ్రీ చెంగల్రాయ నాయుడుకు 2,18805 ఓట్లు రాగా శ్రీ రాజగోపాలనాయుడు 2,29252 ఓట్లు సంపాదించి విజయాన్ని సాధించారు.

ఈ నియోజకవర్గంలో సుమారు 1,45,000 మంది హరిజనులు, దాదాపు అదే సంఖ్యలో రెడ్డి, కమ్మ కులాలకు చెందినవారు ఉంటారని అంచనా. ముస్లిములు సుమారు 65 వేల మంది ఉండవచ్చు. మిగతావారు ఇతర కులాలకు చెందినవారు ఉన్నారు.

ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాజగోపాల నాయుడు, జనతా అభ్యర్థి శ్రీ చెంగల్రాయ నాయుడు కమ్మకులానికి చెందినవారు కాగా లోక్‌దళ్ అభ్యర్థి శ్రీ తిమ్మారెడ్డి రెడ్డి కులానికి చెందిన వారు.

శ్రీ రాజగోపాలనాయుడు బంగారుపాళ్యం తాలూకా దిగువ మాఘం గ్రామానికి చెందినవారు. మధ్యతరగతి కుటుంబానికి చెందినవారు. 1958 లో కేసన్ ఉద్యమంలో తీవ్రంగా పనిచేసినవ్యక్తి. అప్పట్లో శాసన సభకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చెంగల్రాయనాయుడు, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ చిన్నపు రెడ్డి లతో శ్రీ రాజగోపాల నాయుడు కృషీక్ లోక్‌పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు.

శ్రీ రాజగోపాలనాయుడు లోక్‌సభ సభ్యులు అయిన తర్వాత మరి ముఖ్యంగా పథకం ప్రకారం రోడ్లు నిర్మాణం, గృహాల నిర్మాణం పథకం క్రింద బలహీన వర్గాల వారికి ఇళ్ళ నిర్మాణం, గ్రామాలకు విద్యుత్ సౌకర్యం, వంటి అభివృద్ధి కార్యక్రమాలను తమనియోజక వర్గంలో తమలు పరిచారని ఇందిరా కాంగ్రెస్ వారు తెలుపుతున్నారు.

శాసన రెండు పర్యాయాలు శాసన సభ్యునిగా, రెండుసార్లు శాసన మండలి సభ్యునిగా ఉండి నియోజకవర్గం అభివృద్ధికి సాటు పడిన వ్యక్తిగా పేరుగాంచారని చెప్పారు.

ఇందిరా కాంగ్రెస్‌కు చెందిన అయిదు శాసన సభ నియోజక వర్గాలలో తమ అభ్యర్థికే మెజారిటీ వస్తుందని, అంటేగాక జనతా అభ్యర్థులు ఉన్న రెండు శాసన సభ నియోజక వర్గాలలోని ఓట్లు కూడా తమ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని ఇందిరా కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా వేపంజేరి నియోజక వర్గంలో మెజారిటీ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

హరిజనులు, ముస్లింలు అంతా తమ అభ్యర్థికే పూర్తిగా మద్దతు ఇస్తున్నారని వారు అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లలితెకొలానికి చెందిన వారు గనుక ఆ కులస్తుల ఓట్లు అన్నీ తమకే వస్తాయని వారి విశ్వాసం.

గత ఎన్నికల్లో జనతాపార్టీకి మద్దతు ఇచ్చిన డి. ఎం. కె. వారు ఇప్పుడు ఇందిరా కాంగ్రెస్‌ను బలపరుస్తున్నారని, అదేవిధంగా చిత్తూరు పట్టణంలోని కమాటీ మంద్రానికి చెందిన సుమారు 2 వేల ఓట్లు కూడా తమకే వస్తాయని ఇం. కాం. వారు చెప్పారు. పట్టణంలో డి. ఎం. కె. ఓట్లు దాదాపు 5వేలు ఉంటాయి.

చిన్నతనం నుండి శ్రీ రాజగోపాలనాయుడు రైతునాయకుడుగా పేరు గడించారని, అందువల్ల రైతాంగం కూడా ఆయనకే ఓటు చేస్తారని వారు అంటున్నారు.

కేంద్రంలో జనతా పార్టీ అధికారం లోకి వచ్చి రెండున్నర నిళ్లు కూడా నిలకలేక పోవడంతో ప్రజలలో అపార్టీపై మమకారం పోయిందని, గత ఎన్నికల్లో జనతాకు ఓటు చేసిన వారు ఇప్పుడు ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థికే ఓటు చేస్తారని అంటున్నారు. గత ఎన్నికలకంటే తమబలాబలాలు పర్యాయం హెచ్చు మెజారిటీ వస్తుందని ధీమాగా వున్నారు.

గత ఎన్నికల్లో రెడ్డి, కమ్మకులాలకు చెందిన వారు జనతాకు ఓటు చేశారని, ఇప్పుడు రెడ్డి లోక్‌దళ్‌కు వేస్తారని, కమ్మవారిలో సగం మంది ఇందిరా కాంగ్రెస్‌కు, మిగతా సగం మంది జనతా అభ్యర్థికి వేస్తారని ఇందిరా కాంగ్రెస్ వారి అభిప్రాయం. వెనుకబడిన తరగతులలో ఇందిరా కాంగ్రెస్‌కు ఓటుచేయని కొద్దిమంది మాత్రమే జనతాకు మద్దతు ఇస్తారని వారి అంచనా. ఈ పర్యాయం కూడా తమ అభ్యర్థి హెచ్చు మెజారిటీతో ఈ స్థానాన్ని కైవశం చేసుకొనగలరని ఇందిరాకాంగ్రెస్ వారు చెబుతున్నారు.

జనతా అభ్యర్థి శ్రీ చెంగల్రాయ నాయుడు చిత్తూరుకు చెందిన పెద్ద చూస్తేనిమి. శ్రీ నాయుడు జిల్లా బోర్డు అధ్యక్షునిగా ఉన్న కాలంలో జిల్లాలో రహదారులు, పాటశాల నిర్మాణం వంటి కార్యక్రమాలు ఉధృతంగా చేపట్టి ప్రజలలో మంచి గుర్తింపు సంపాదించుకొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని పదవికై శ్రీయుతులు రంగా, సంజీవరెడ్డి గార్లమధ్య పచ్చిన పోటీలో శ్రీయుతులు రంగా, సంజీవరెడ్డి శ్రీనాయుడు శ్రీ సంజీవరెడ్డిని బలపరిచారు. అవిభక్త మద్రాసు రాష్ట్రంలో ఈయన శాసనమండలి సభ్యునిగా ఆ తర్వాత శాసన సభ్యునిగా పనిచేసి పల్లా అభివృద్ధికి పాటు పడిన వ్యక్తిగా కీర్తిగడించారు. రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడవని కూడా నిర్వహించారు. సీనియర్ రాజకీయ నాయకులతో సంబంధాలు నెలకొన్న వ్యక్తి. ఇటీవల జనతాపార్టీ చీలిపోయేంత వరకు వీరు శ్రీ సంజీవరెడ్డి వెన్నులుగానే ప్రజల్లో నిలిచినవారు.

శాసన సభ నియోజక వర్గం ద్వారా శ్రీ చెంగల్రాయ నాయుడు జనతా మద్దతులో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈయన జనతా ఎన్నికల సంఘ సభ్యులు.

శ్రీ చెంగల్రాయ నాయుడు చిత్తూరుడు శ్రీ వేంకటేశ్వర చౌదరి చిత్తూరు నియోజకవర్గంలో జనతా పార్టీ అభ్యర్థిగా శాసన సభకు ఎన్నికై వందువల్ల ఈ నియోజక వర్గంలో ఓట్లు శ్రీ చెంగల్రాయ నాయుడుకే బాగా పడ్తాయని జనతా వారు అనుకొంటున్నారు. మరో జనతా శాసన సభ్యుడు గల పేపంజేరి నియోజక వర్గంలో కూడా ఓట్లు తమకే వస్తాయని వారు అన్నారు.

గత శాసనసభ ఎన్నికల్లో చిత్తూరు, కుప్పం నలమనేరు, వేపంజేరి స్థానాలలో అన్నా డి. ఎం. కె. పోటీ చేసిందని, చిత్తూరు నియోజక వర్గంలో 14,000 ఓట్లు మిగతా స్థానాలలో వాలుగైదు వేల వంతున ఓట్లను ఆపార్టీ సంపాదించిందని, గత లోక్‌సభ ఎన్నికల్లో అన్నా. డి. ఎం. కె. కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచగా, ఈ ఎన్నికల్లో జనతా అభ్యర్థికి మద్దతు ఇస్తున్నందువల్ల అన్నా డి. ఎం. కె. ఓట్లు రెండు అభ్యర్థి విజయానికి బాగా దోహదం చేయగలవని జనతా వర్గాల వారు వివరించారు.

సాటూరు పంతతేటు ప్రాంతంలో, తవణంపల్లి రోడ్ వైపు గల గ్రామాలలో గత ఎన్నికల కన్నా ఇప్పుడు జనతా పార్టీకి బాగా అనుకూల వాతావరణం ఉందని వారు చెప్పారు.

ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి నియోజక వర్గంలో సరిగా పనిచేయలేదని అవ ప్రధ ఉందనీ, అయన వ్యక్తిగతంగా చాలా మందితో సంబంధాలు పెట్టుకోలేదన్న అపకీర్తిని సంపాదించారనీ, అందుచేత హరిజనులలో అయనపట్ల అసక్తి తగ్గడంవల్ల హరిజనులలో 50 శాతం ఓట్లు తమ అభ్యర్థికే వస్తాయని జనతా వారు భావిస్తున్నారు. జనతా పార్టీ గెలిస్తే శ్రీ జగ్‌జీవన్‌రాం ప్రధాని కాగలరన్న నమ్మకంతో చదువు కొన్న హరిజన యువకులు కూడా జనతాపార్టీని బలపరుస్తున్నట్లు వీరు తెలుపుతున్నారు.

చిత్తూరు పట్టణంలో జనతా పార్టీకే ఎక్కువ ఓట్లు వస్తాయనీ, కమ్మవారిలో 75 శాతం జనతాకు, మిగతావి ఇందిరా కాంగ్రెస్‌కు పడతాయనీ, రెడ్డి కులంలో 97 శాతం జనతా అభ్యర్థికే వస్తాయని వారు తమ భరోసాను వ్యక్తం చేశారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డు మాజీ అధ్యక్షులు గతంలో ఇం. కాం. మద్దతుదారులు ఇచ్చారనీ, ఇప్పుడు ఆయన జనతా అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారని, లద్ విధంగా బంగారుపాళ్యం జమీందారు కూడా ఈ అభ్యర్థికే పని చేస్తున్నారనీ, ఆ జమీందారు క్రింద దాదాపు 50 గ్రామాలు ఉన్నాయని జనతా వారు తెలియ జేశారు.

గత లోక్‌సభ ఎన్నికల్లో కుప్పం, పుంగనూరు, ప్రాంతాలలో శ్రీ చెంగల్రాయ నాయుడుకు బాగా ఓట్లు తగ్గగా, మిగిలిన ప్రాంతాలలో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థితో సమానంగా ఓట్లు వచ్చాయనీ, అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి సుమారు 10 వేల ఓట్ల మెజారిటీతో మాత్రమే నెగ్గారనీ, అందుచేత మిగతా ప్రాంతాలలో బాటు పై రెండు ప్రాంతాలలో ఈసారి హెచ్చు ఓట్లు సంపాదిస్తే తమ అభ్యర్థి విజయాన్ని సాధించగలరని జనతా వారు భావిస్తున్నారు.

లోక్‌దళ్ అభ్యర్థి శ్రీ తిమ్మారెడ్డి వాయల్పాడు తాలూకా ఉరయమాణిక్యం గ్రామానికి చెందినవారు. ఈయన రాజకీయాలలో సీనియర్ వ్యక్తిగా పరిగణింపబడుతున్నారు. శ్రీ రెడ్డి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు.

అవిభక్త మద్రాసు రాష్ట్ర సమయం నుండి 1972 వరకు శాసన సభ్యునిగా శ్రీ రెడ్డి ఉన్నారు. ప్రస్తుత మంత్రి శ్రీ ఎస్. అమరనాథరెడ్డి, 1962 ఎన్నికల్లో శ్రీ తిమ్మారెడ్డి చేతి ఓడించారు. అయితే ఆ ఎన్నికపట్ల ఆయన్ని వ్యయస్థానంలో జరిగిన వివాదంలో శ్రీ తిమ్మారెడ్డికి అనుకూలంగా తీర్పు వచ్చింది.

శ్రీ తిమ్మారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ బోర్డు అధ్యక్షులుగా కూడా పనిచేశారు. రెండు మంత్రి పదవులలో వ్యవసాయం, ఆబ్కారీ, రెవిన్యూశాఖ మంత్రులుగా ఈయన ఉన్నారు.

1977లో లోక్ సభకు రాజంపేట నియోజకవర్గంలో జనతా అభ్యర్థిగా పోటీ చేసి శ్రీ రెడ్డి ఆపజయాన్ని పొందారు.

శ్రీ తిమ్మారెడ్డి జిల్లాలోని ప్రజలలో కుల భావాన్ని పెంచారన్న అపవాదు ప్రజల్లో నివసిస్తున్నదని ఈయన ప్రత్యర్థి వర్గాలవారు ఆరోపిస్తున్నారు.

ప్రస్తుత ఎన్నికల్లో శ్రీ రెడ్డి అలస్యంగా రంగంలో ప్రవేశించారనీ, అది ఆయనకు కొంత మేలు చేకూర్చలేక పోయిందనీ అంటున్నారు. అయితే, గత 20 రోజులగా ఇందిరా కాంగ్రెస్, జనతా అభ్యర్థులు చేస్తున్న ప్రచారంతో సమానంగానే శ్రీ రెడ్డి కూడా ఇప్పుడు ఉన్నారని లోక్‌దళ్ వారు అంటున్నారు.

సన్నకారు, మధ్య తరగతి రైతుల ఓట్లు తమపార్టీ అభ్యర్థికే పడతాయనీ, రెడ్డి కులంలో 90 శాతం ఓట్లు ఆయనకే వస్తాయనీ, ముస్లింలలో కనీసం 5శాతం ఓట్లు వస్తాయనీ, లోక్‌దళ్‌వారు చెబుతున్నప్పటికీ, శ్రీ తిమ్మారెడ్డి ఆలస్యంగా రంగంలో దిగడం వల్ల ఆయన అనుయాయులు అప్పటికే ఇందిరాకాంగ్రెస్ జనతా పార్టీ అభ్యర్థులకు పనిచేయాలంటూ ప్రచారంలోనికి వచ్చారని అపార్టీలవారు తెలిపారు.

మంత్రిగాను, ఖాదీబోర్డు అధ్యక్షులుగాను ఈ ప్రాంతంలో శ్రీ తిమ్మారెడ్డి ఎందరికో వ్యక్తిగతంగా సహాయంచేసిఉన్నారు. వారందరూ ఇప్పుడు ఆయన్ను బలపరచి గెలిపిస్తారని శ్రీ రెడ్డి అనుయాయులు భావిస్తున్నారు.

శాసనసభ నియోజక వర్గం వారీగా తమ అభ్యర్థి ప్రచారం జరుపుతున్నారనీ, ప్రచారం ఇప్పుడిప్పుడే పుంజుకొంటోందనీ, గతంలో మంత్రిగా పని చేసిన పలుకుబడివల్ల తమ అభ్యర్థికి కూడా మెజారిటీ ఓట్లు వస్తాయని లోక్‌దళ్ వారు ధీమాగా చెబుతున్నారు.

ఏది ఏమైనప్పటికీ నియోజకవర్గంలో జనతా, ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యనే తీవ్ర పోటీ ఉందనుకోవచ్చని ప్రజలలో అధిక సంఖ్యాకులు భావిస్తున్నారు.

ఆంధ్రప్రతిక ప్రత్యేకప్రతినిధి

మజిన్ ఎం.ఎల్.ఏ. ఎన్నిక సక్రమమే

హైదరాబాదు, డిసెంబరు 22:

యాకుత్‌పురా శాసనసభలో మజిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ సభ్యుడు శ్రీ బాకర్ అగా కు వ్యతిరేకంగా పెటిన దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ నరసింగరావు నేడు కొట్టివేశారు.

యాకుత్ పురాకు చెందిన ఒకవోటరు శ్రీ అజీజ్ అహ్మద్, శ్రీ బాకర్‌అగా, ఎన్నికల సందర్భంగా మతతత్వాలను రెచ్చగొట్టారని కనుక అతని సభ్యత్వాన్ని రద్దు చేయాలని పిటిషన్ పెట్టారు. (హి. వ.)

నేడు అదోనిలో జరుగుచున్న లయన్ రీజినల్ కాన్ఫరెన్సుకు పాల్గొనుచున్న ప్రతినిధులకు
మా శుభాకాంక్షలు!
నాగార్జున సేవింగ్ సర్టిఫికెట్
H. O. కొత్త బజారు, గుంటూరు - 522002.
రిజిస్టర్డ్ నెం. 21/79 — ఫోన్: 24055
అదృష్టవంతులందరికీ అద్భుతమైన సదవకాశము!
మీ మదుపుకు అదుపు లేని ఆదాయం!

నేడే మా "వైజయంత" - "పనిరి" గ్రూపులలో
సభ్యులు కండి — లక్షాధికారులు కండి.

ప్రకాశం జిల్లాలో వివరములకు సంప్రదించండి:
ప్రకాశ్ మెడికల్ స్టోర్స్, బ్రాంక్ రోడ్, ఒంగోలు—523001.

Radhika

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ
బొంబాయి / ఢిల్లీ / కాన్పూరు / ఖరగపూర్ / మద్రాసు &
ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బి.హెచ్.యు., వారణాసి.
1980–81 సెషన్‌కు ప్రవేశ ప్రకటన

బి.ఆర్క్., బి.టెక్., ఎం.ఎస్., ఎం.ఎస్.సి., మరియు బి.ఫార్మ్ డిగ్రీలకు గాను ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, సైన్సెస్ మరియు ఫార్మ్యూటికల్స్ కోర్సులలో మొదటి సంవత్సరం తరగతులలో ప్రవేశము భారతదేశమంతటా పలు కేంద్రములలో 1980 మే నెల 5మరియు 6వ తేదీలలో నిర్వహించే సంయుక్త ప్రవేశపరీక్ష [జె.ఇ.ఇ] ద్వారా ప్రధానంగా యివ్వబడును.

ప్రస్తుతం భారతదేశంలో వుంటూ ప్రవేశము కోరే వారందరూ ఒక్కొక్కటి 3గంటల వ్యవధితోవుండే మెథ్మెటిక్స్, ఫిజిక్స్, నూతనమాటిక్సు, ఇంగ్లీషులలో 4 పేపర్లతో కూడిన సంయుక్త ప్రవేశ పరీక్షకు హాజరుకావలెను. ఇతరదేశములలోగల భారతీయులకు (INRA) నివాసీయులకు [FN] మరియు భారతప్రభుత్వ నామినీలకు [GOIN]కు కొండిషిన్సు మాత్రమే డైరెక్టు అడ్మిషన్ ద్వారా భర్తీచేయుటకు కేటాయించబడును.

1980 అక్టోబరు 1వ తేదీనాటికి 21 సంవత్సరములకు [పి.యు / పి.డి.సి.లకు 23 సంవత్సరములు] మించకుండా వయసుకలిగి, ఫిజిక్స్ / మెథ్మెటిక్స్ / పదవతరగతి లేదా ఇందుకు సమానమైన పరీక్షలో పుత్తీర్ణులైన తర్వాత కెమిస్ట్రీ మాథెమాటిక్సు, మరియు బిజీకులను చేర్చారు నట్టక్కటిగా ఒక సంవత్సరం కోర్సు పూర్తిచేసి యున్నవారు, పదవతరగతి పై స్థాయిలో పబ్లిక్ పరీక్షలో పుత్తీర్ణులై యున్నవారు దరకాస్తు చేయుటకు అర్హులు. రాగల కొద్ది మాసములలో [అనగా 10+2 పద్ధతిలో 11వ తరగతి లేదా ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం / రెండు సంవత్సరముల పి.యు.సి / పి.డి.సి] వారు కూడా తాత్కాలికంగా దరకాస్తు చేయుటకు అర్హులు.

ప్రతి ఇన్‌స్టిట్యూట్‌నందు పి.హు, పి.టి.కు మరియు భారతదేశ రక్షణతో, యుద్ధమునందు చనిపోయిన రక్షణదళములకు చెందిన పిల్లలకు సంయుక్త ప్రవేశపరీక్షలో వారు అర్హత పొందుటకు లోబడి కొంచిన్సు కేటాయించబడును.

పూర్తి సమాచారములో గల పుస్తకములకు, సంయుక్త ప్రవేశపరీక్ష [జె.యి. యి.]కు దరకాస్తుఫారములకై అభ్యర్థనలు 25 జనవరి 1980 వరకు ఈ క్రింది అధికారులచే స్వీకరించబడును. అభ్యర్థనతో పాటు [1] స్వంతచిరునామా వ్రాసిన స్టాంపులుఅంటించని 30 × 13 సెం.మీ. సైజుకవరును [2] రు.2.00లకు 'ఐ.ఐ.టి మద్రాసు' పేర్న స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా, ఐఐటి మద్రాస్ బ్రాంచిపై గల బ్యాంకు డ్రాఫ్టును లేదా పోస్టుఆఫీసు, మద్రాసు—600036 పై పోస్టల్ ఆర్డరును జతపర్చవలెను. కాని ఇన్‌స్టిట్యూట్ కవుంటరు వద్ద దరకాస్తుఫారముల అమ్మకము 4 ఫిబ్రవరి 1980 వరకు కొనసాగును.

తేక్‌మనీ, అడ్మిషన్ కమిటీ,
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,
మద్రాసు — 600036.

పై రెక్టు అడ్మిషన్ విషయమై పూర్తి సమాచారమును, ఆర్గనైజింగ్ తేక్‌మన్, అడ్మిషన్ కమిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, న్యూఢిల్లీ—110029 వారినుంచి పొందవచ్చును.

5 సంవత్సరముల డిగ్రీకోర్సు యొక్క మొదటియేడాది కోర్సులో ప్రవేశము అభిలషించు అభ్యర్థులందరూ జూలై 15 మరియు 16వ తేదీలలో నిర్వహించే జాయింట్ అడ్వాన్స్‌డ్ టెస్టుకు హాజరై ఒక సంవత్సరం ఎగ్జంప్షన్‌ను పొందగలరు. మరియు వీరు 12 వ స్టాండర్డ్ లేదా సమానమైన బోర్డు / యూనివర్సిటీ / ఇన్‌స్టిట్యూట్ పరీక్షలో యిదే క్రమంలో పై కోర్సులకు సంబంధించిన సబ్జెక్టులో పుత్తీర్ణులై యుండవలెను.

పూర్తిచేసిన దరకాస్తులు పై ఆరు ఇన్‌స్టిట్యూట్‌లలో దేనికైనా సరా 4 ఫిబ్రవరి 1980వ లోపుగా అందునట్లు పంపవలెను.



పారవంతమైన నేలయే మేలైన పైరుల కాధారం. వరి, జొన్న, నజ్జ పైర్లలో అధిక దిగుబడులు ఎల్లప్పుడూ పొందాలంటె భూసారం అధిక స్థాయిలో ఉండాలి.
భూసారాన్ని అధిక స్థాయిలో ఉంచుకొనేందుకు ప్రతి పైరుకు సిఫార్సు ప్రకారం భాన్వరం, పొటాష్‌లను కూడ నత్రజనితోపాటు వేయాల్సి ఉంటుంది.
వరి, జొన్న, నజ్జ పైర్లకు దుక్కిలో వేసేందుకు నత్రజని, భాన్వరం, పొటాష్‌లను సరియైన పాళ్ళలో కలిగియున్న ఎరువు విజయ్ 17-17-17. పైపాటు వేసేందుకు విజయ్ యూరియా తగిన ఎరువు.

మోతాదు (ఎకరాకు కిలోలలో)

పైరు	దుక్కిలో విజయ్ 17-17-17	పైపాటుకు విజయ్ యూరియా
అధిక దిగుబడి వరి	150	50
దేశవాళి వరి	75	25
హైబ్రిడ్ జొన్న, నజ్జ	125	45

నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులను తయారుచేయువారు
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్

పూర్తి వివరాలకు ఈక్రిందివారిని సంప్రదించండి
ఏరియా మేనేజర్,
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్,
హైదరాబాదు 500 028

గంటల పంచాంగం

1979 డిసెంబర్ 23 ఆదివారం

సిద్ధార్థి సం॥ సంవత్సరం పుష్య మాసం కృష్ణపక్షం తా. 8—51, ఉదయం 1—44 మధ్యాహ్నం గం॥ 7—00 నుండి 8—30 కు.

1979 డిసెంబర్ 24 సోమవారం ఉదయం పుష్య తా. 1—43 తెల్లవారు జాము 12—17, సాయంత్రం 8—31 నుండి 10—01 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 1972)

ఆంధ్రపత్రిక

మనలేయాని యాశపడినిచో
నరవర యాత్మప్రియమగు తన సువంబునకు
నొరులకు మేలు సేయకనిక
మానుగనుము సరవా ధర్మపథమునకెల్ల!
సుభాషితము

శ్రీ సిద్ధార్థి నామ సం॥ పుష్య శుద్ధ పంచమి
ఆదివారం

ఇరాన్‌లో అమెరికన్ బందీలు

ఇప్పటికి రెండు నెలలు కావస్తున్నా ఇరాన్‌లో అమెరికన్ బందీల సమస్య పరిష్కారం కానలేదు. ఈలోగా భద్రతా మండలి అమెరికన్ బందీల విడుదల కోరుతూ ఇరాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసి కూడా ఇరవయి రోజులకు పయిగా అయింది. మండలి తీర్మానాన్ని అనుసరించి మిత ప్రధాన కార్యదర్శి కుర్ట్‌వాల్డ్ హీమ్ ఇరాన్‌ను సందర్శించడానికి చేస్తున్న ప్రయత్నాలు ఏమీ ఫలిస్తున్న జాడ లేదు. ఇప్పుడు మళ్లీ ఐక్యరాజ్య సమితి 34 వ సమావేశాన్ని ముగిస్తూ అధ్యక్షుడు సలీమ్ అహ్మద్ సలీమ్ "బందీలను తక్షణం విడుదలచేసి భద్రంగా వారి దేశానికి పంపాలని" ఇరాన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తికయినా ఫలితం వుంటుందనే అనుకోలేము.

ప్రపంచ ప్రజలు, అలీన రాజ్యాల ప్రతినిధి సంస్థ ఐక్యరాజ్య సమితి, అమెరికన్ బందీల విషయంలో సానుభూతి ప్రకటిస్తూ, ఏకకంఠంతో వారి విడుదల కోరుతున్నప్పటికీ అయోతుల్లా ఖొమేనీ, ఆయన నియంతృత్వం కింద నడిచే ప్రభుత్వం ఏమాత్రం ఖాతరు చేయటం లేదు. పైపెచ్చు ఎప్పటికప్పుడు బందీలను గూఢచారి నేరాల కింద విచారణకు నిలబెట్టుతామని బెదిరించడం జరుగుతోంది. ఇంతవరకు ఈ వ్యవహారంలో ఇరాన్ పాలకుల ధోరణి గమనిస్తే, మామూలు నాగరిక పద్ధతులకు వారు లొంగేట్లు లేదని, అమెరికాకే గాక, మరెవరికైనా అనిపించటంలో తప్పు లేదు.

మాను అమెరికా తమకు అప్పగించదజాలదనీ, ఏ సభ్య దేశమూ, ఈ కోరికను సమర్థించబోదనీ ఖొమేనీకి తెలుసు. అదీగాక, మాను అప్పుడు అమెరికాలో కూడాలేరు. వారి అటువంటప్పుడు బందీల విడుదల సమస్యను దానితో ముడిపెట్టి ఉద్రిక్తత కొనసాగిస్తున్నారే అనలు ఉద్దేశ్యం మరొకటి వుండవచ్చు. అది ఏదైనా సాధించగలరో, దానివల్ల వారికి ప్రయోజనం ఎంత అన్నది కూడా వారు ఆలోచించారు. అంతకూ ఈ బందీల విషయంలో ప్రయత్నాధికారం ప్రభుత్వానిదా, మరీ తీవ్రవాదులయిన వారిని ముఖ్యంగా విద్యార్థులను కాదని వారేమైనా చేయగలరా అన్న సందేహం కూడా లేకపోలేదు.

బందీల విముక్తికి, ఇంతవరకు మాను స్వయంగా తీసుకున్న చర్యలవల్లగాని మండలి ద్వారా చేసిన విజ్ఞప్తులవల్ల గాని ఫలితం కనిపించనందువలన ఇక ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు ప్రయోగించి లొంగి వచ్చేటట్లు చెయ్యాలని భద్రతా మండలిని అమెరికా కోరుతుంది. ఇరాన్ పాలకుల మొండి వైఖరి దృష్ట్యా అమెరికా ఇలా కోరడంలో తప్పులేదు కాని, దీని వల్ల ఇరాన్‌కు తగిలే దెబ్బ ఎటువంటిదో ఏమో కాని, ఇరాన్ చమురుపై ఆధారపడే అమెరికా మిత్ర దేశాలకే ఎక్కువ దెబ్బ తగులవచ్చు. ముఖ్యంగా జపాన్, పశ్చిమ ఐరోపా దేశాలు ఎంతవరకు అమెరికాతో కలిసివస్తాయి, రష్యా వైఖరి ఏమిటీ అన్నది సందేహం. ఒకవేళ ఈ తీర్మానం నెగ్గినా, వెనుక రొడీషియాపై ఆంక్షలు ఏమాత్రం అమలయాయో ఇవి కూడా అంతే కావచ్చు. ఏమైనా కేవలం మండలి తీర్మానాలవల్లనే పని జరగదన్న అనుభవం కాపలసినంత ఉన్నది కనుక మరింక ఓపికపట్టి, ఇతర రాష్ట్రాల ప్రయత్నాలు కొనసాగించడం అమెరికాకు తప్పనిసరి.

హనుమకొండ: పి.వి. ఆధిక్యత

(వ పేజీ తరువాయి)

రటు: "అమ్మా మేము మొదట నిండి అమ్మ (ఇందిరమ్మ) తోనే వుంటున్నాము. బ్రహ్మానందరెడ్డి అమ్మను వదలిపోయి మళ్లా వచ్చారు. శ్రీ వెంగళరావు, శ్రీ దేవరాజ అర్స్ వెళిపోయారు. మేము ఎప్పుడూ అమ్మతోనే వుంటున్నాము.

అంటే శ్రీమతి గాంధిని గెలుపొందాక మధ్యలో వదలి వెడతారేమోనన్న సందేహం పేద ప్రజలలో వున్నదని తేలుతోంది. శ్రీమతి గాంధి ప్రతిపాదించిన, బలహీనవర్గాలకు శాసనసభలో 62 శాతం కోటాను, ముఖ్య మంత్రిగా వున్నప్పుడు ప్రధమంగా శ్రీ పి. వి. అమలు చేసిన విషయం రాష్ట్రంలో ఈ వర్గాలకు బాగా తెలుసు. అందువలనే ఈ వర్గాలలో శ్రీ పి. వి. కి మంచి ఆదరణ వర్గం వుంది. బహు భాషాకోవిదుడుగా, అనర్గళ ఉపన్యాసకుడుగా వోటరును, ప్రజలను ఆకటుకోగల ప్రతిభ శ్రీ పి. వి. కి వెన్నతో పెట్టిన విద్య.

కాంగ్రెస్ (అర్స్) అభ్యర్థి శ్రీ పెద్దారెడ్డి అమ్మారెడ్డి న్యాయవాది. జిల్లా మార్కెటింగ్ సొసైటీకి అధ్యక్షులుగా పని చేసిన వారు. కాంగ్రెస్ (ఐ) వ్యతిరేకుల బలం తనకు తోడ్పడగలదని, అన్ని ప్రతిపక్షాల మద్దతు విజయం చేకూరగలదని, కాంగ్రెస్ (అర్స్) వర్గాల భావిస్తున్నారు.

కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ పి. వి. సానికుడు కాబట్టే ప్రచారం ప్రతిపక్షం వారు చేస్తున్నారు. ఈ ప్రచారం కొంతమందికి పరిమితమయింది. ఇటువంటి ప్రచారం వోటరును ఆకటుకోడానికి తోడ్పడదు. అందులో ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసిన వ్యక్తి, పోరీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడైన వ్యక్తిని ఈ పూరువాడు కాదు, ఈ జిల్లావాడు కాదని చేసే ప్రచారాన్ని సామాన్య ప్రజానీకం పట్టించుకోవడం లేదు.

శ్రీ జవార్థరెడ్డి సానికుడు కాబట్టి ఆయనకే వోటు యివ్వాలని ప్రచారం చేస్తున్నాయి. ఇది వారికంత పెద్దగా లాభం చేకూరగలదో చూడవలసి వుంది.

రాష్ట్ర రాజకీయాలో వచ్చిన మార్పు వల్ల ఇక్కడ కాంగ్రెస్ (ఐ) బలం పుంజుకుంటూ పెరిగింది. ప్రత్యేక పై శ్రీ పి. వి. చాలా అధిక్యతలో వున్నారు.

కర్నూలులో ఇండిపెండెంట్‌కు జనసంఘ మద్దతు

ప్రస్తుత లోకసభ సమ్మధ్యంతర ఎన్నికల తోరణమాస్తే ఇదివరకటి ఎన్నికలలో పోల్చదానికి వీలు లేకుండా వున్నది. ఈ ఎన్నికల్లో పోరిన అభ్యర్థులకంటె ముఖ్యంగా దేశ నాయకులు ఒకరి కొకరు విమర్శించుకోవడమే ముఖ్యంగా కనబడుచున్నది.

అలాగే ప్రజల్లో కూడా ఈ ఎన్నికల ప్రచార తోరణిని పట్టించుకోవడం లేదు. అసక్తి చూపడంలేదు. కాబట్టి వోటింగ్ అనుకొన్నంతగా జరుగకపోవచ్చు. ఇందుకు ప్రస్తుత ఆహార ధాన్యాల అధిక ధరలు విరుద్ధ సమస్యలు. యింకా ఇతర వ్యక్తిగత సమస్యలు కొంత కారణం కావచ్చును. ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలలోనే ఐక్యత లేకపోవడం మరొక ముఖ్య విశేషం.

ఈ ఎన్నికలలో రాజకీయ ప్రముఖులు

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి.

పోటీలు కూడా దిగజారిపోయింది. పదవుల కోసం పోరీ పిరాయింపులు, పోరీ లోటోక్కెటు కాకలతే, పోరీలు ఎదులుకోవడం, అధికారంకోసం, అవకాశాన్ని చూసుకొని సిద్ధాంతాలతో, ఆదర్శాలతో పని లేకుండా పదవిని అందుకోవాలనే ఉద్దేశం ప్రధాన రాజకీయ నాయకులకి ఉన్నదని ప్రతి వోటరు గమనిస్తూ ఉన్నాడు.

అందులో ఈవాడు వోటరు తమ వోటును ఎలా సద్వినియోగ పరుచుకోవాలో తెలుసుకొన్న రోజులు. అందుకే నేడు వోటరు తమ వోటును ఎవరికి వేసేది నుండుగా



శ్రీ నిసార్ అహమ్మదీ.

చెప్పడంలేదు. అందువలన ఈ ఎన్నికలు ముఖ్యంగా బలహీన, దళితవర్గాలపై ఎక్కువగా ఆధారపడి వుంటుంది. నేతాఫులు, మధ్య తరగతి ప్రజలపై అంతగా కనబడుటలేదు.

అయితే కర్నూలు జిల్లాలోని కర్నూలు, నంద్యాల లోకసభ నియోజక వర్గాలలోని ముఖ్యంగా బలహీన, దళిత వర్గాలలో చాలా మందికి శ్రీమతి ఇందిరాకాంధిపై అభిమానం అధికంగా కనబడుతున్నది. దళితవర్గాల స్త్రీ ఓటరును ప్రత్యేకంగా "ఇప్పుడు వేసే మీ ఓటు, మీరుగా ఇందిరమ్మకే, కాబట్టి మేమం అమ్మకు అప్పు వచ్చేవన్నికి చేయుము" అని గట్టిగా చెప్పింది. అంతేకాదు "అమ్మ వస్తే మాకందరికి పేలు చేస్తుంది అని మరోరు అన్నారు. కర్నూలు లోకసభ నియోజకవర్గానికి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి తిరిగి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. జనతాపార్టీ కి చెందిన ముస్లిం యువకుడు శ్రీ నసీర్ అహమ్మద్, లోక్‌దల్ అభ్యర్థి శ్రీ కె. వెంకటస్వామి, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పి. మల్లికార్జునశాస్త్రిల మధ్య పోటీ కనబడుచున్నది. ఇంకా ఇక్కడ శ్రీ జజక్. ఎం. అబ్బాస్‌ఆలీ, కె. నీలకంటరెడ్డి, శ్రీ చౌదరి గులాం హుస్సేన్ ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్నారు.

కర్నూలు పార్లమెంటరీ నియోజకవర్గంలో 6,79,068 మంది వోటర్లు కలరు. వీరిలో 3,46,534 స్త్రీలు—3,32,534 పురుషులు కలరు. మొత్తం 919 పోలింగు కేంద్రాలు కలవు. అందులో హరిజనులకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు 153 వున్నవి. ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు, పత్తికొండ, డోన్, కర్నూలు శాసనసభా నియోజక వర్గాలు వున్నవి. అందులో కోడుమూరు శాసనసభ నియోజకవర్గం (రిజర్వుడు), సభ్యుడు శ్రీ డి. మునుస్వామి తప్ప మిగతా వారంతా కాంగ్రెస్ (ఐ) పార్టీకి చెందిన వారే.

కర్నూలు జిల్లాలోని కర్నూలు, నంద్యాల లోకసభ కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుస్తారని చెప్పడమే గాకుండా కృషి చేస్తున్నారు.

హరిజన, ముస్లిం వోట్లు అచ్చి వూర్తిగా తమకే వస్తాయని కాంగ్రెస్ (ఐ) భావిస్తున్నప్పటికి కొంత వీరిక కర్నూలు, ఆదోని పట్టణాలలో వుంటుందని అంటున్నారు.

జనతాపార్టీ అభ్యర్థి శ్రీ నిసార్ అహమ్మద్ ముస్లిం కులానికి చెందినవాడు. నియోజకవర్గంలోని ఎదాపు లక్ష, 20 వేల ముస్లిం వోట్లు వున్నారని, వారి వోట్లు దాదాపు తనకే రాగలవని, జనతాపార్టీ వారు అంటున్నారు. అలాగే కర్నూలు, ఆదోని పట్టణాలలో ముస్లింలు ఎక్కువగా వున్నారు.

శ్రీ నసీర్ అహమ్మద్ రాజకీయాలకు క్రొత్త అయినప్పటికీ సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొన్నవాడని అపారీ వారు అంటున్నారు. 1978 లో కర్నూలు శాసనసభా నియోజకవర్గానికి జనతాపార్టీ అభ్యర్థిగా నిలుచుండినప్పటికి శ్రీ టి. టక్కెట్టువలన శ్రీ టి. పంపీరు కాస్త ఛాన్సు.

జనతాపార్టీ నాయకుడు శ్రీ జగజీవన్‌రాం ప్రధాని కావడానికి జనతాపార్టీకి వోటు వేయాలనే ప్రచారం ఇక్కడి హరిజనులలో కనుపించడం లేదు. స్థానిక రాజకీయ వర్గాలు ఎన్నికల్లో ప్రధాన పాత్ర వహిస్తాయని జారీయు సమస్యల వైపు ప్రజల దృష్టి మళ్లకుండా కొందరు అంటున్నారు. ఈ నియోజక వర్గంలో పెత్తందార్లు అందరూ కాంగ్రెస్ (ఐ)కే అండగా వున్నారని జనతాపార్టీ వారు అంటున్నారు.

లోక్‌దల్ అభ్యర్థి శ్రీ కె. వెంకటస్వామి నెరుకలపడిన కులాల వారికి చెందిన వారు. ఈ నియోజకవర్గంలోని దాదాపు చాల మంది వోటర్లు నెరుకలపడిన కులాల వారికి చెందిన వారు కాబట్టి తనకే ఎక్కువగా వోట్లు వస్తాయనివారు పార్టీ కార్యకర్తలు అంటున్నారు.

శ్రీ కరణం వెంకటస్వామి బస్సు యజమాని. ఇప్పుడు లారీల వ్యాపారం చేస్తున్నారు. రాజకీయాలకు కొత్తే కాని, జిల్లాలోని రాజకీయ వాయుకులు చాలమంది తెలుసు. కాబట్టి ఈ ప్రాంతంలో మధ్యతరగతి వోట్లు తనకే వేస్తారని, కాంగ్రెస్ (ఐ) అభ్యర్థికి వ్యతిరేకంగా వాడు తనకు అమ్మడు బలపరిస్తానే దీనూలో లోక్‌దల్ పార్టీ వారు వున్నారు. ఈ నియోజకవర్గంలో తమ పార్టీకి ముస్లింల మద్దతు వస్తుందని కూడా వారు అంటున్నారు.

శ్రీ పి. మల్లికార్జునశాస్త్రి.

ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ పి. మల్లికార్జునశాస్త్రి, సైనిక వ్యాయవాది, ఇదివరలో జనసంఘ పార్టీలో కీలక పాత్ర వహించడం వలన అత్యంతక పరిస్థితి కాలంలో జైలుకు వెళారు. తరువాత గత లోకసభ ఎన్నికలో జనతా పార్టీలో చేరి, జిల్లా జనతాపార్టీ అధ్యక్షుడుగా వున్నారు. 1978 లో కర్నూలు శాసనసభ ఎన్నికలో జనతాపార్టీ టిక్కెటు కోసం ప్రయత్నించాడు. తిరిగి ఈ ఎన్నికలో కూడా జనతాపార్టీ టిక్కెటు కోరగా రాష్ట్ర ఎన్నికల సంఘం తిరస్కరించడం వలన, జనతా పార్టీకి రాజీనామా చేసి ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నారు.

శ్రీ శాస్త్రికి జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలలో ఎక్కువ అభిమానాన్ని పొందడం వలన, వారంతా శ్రీ శాస్త్రి విజయానికి తోడ్పడుచున్నటు తెలుస్తున్నది. కర్నూలు, ఆదోని పట్టణాలలోని జనసంఘం కార్యకర్తలు శ్రీ శాస్త్రి విజయానికి ఇంటింటికి ప్రచారం ప్రారంభించారు. శ్రీ శాస్త్రికి గ్రామాలలో మంచి స్థాగత పత్రాలు జరుగుచున్నాయని, ప్రజలు తమకు తాముగా ప్రచారం చేస్తున్నారని, శ్రీశాస్త్రి అభిమానులు చెబుతున్నారు.

మిగతా ఇండిపెండెంటులు తమ ప్రచారాన్ని ఏమంత చెప్పుకోదగ్గదిగాలేదు. శ్రీ కె. విజయభాస్కరరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుస్తారని కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు ధీంగా బజాయింపట్టారు.

శ్రీ విజయభాస్కరరెడ్డికి వ్యతిరేక వర్గీయులుకూడా శ్రీ రెడ్డి విజయానికి పనిచేయడంలోపేక్ష.

శ్రీ క. వెంకటస్వామి.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎం. కె. వి. రెడ్డికి, ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఆది అంధ్ర చిన్న వాలాయణ లకు నామమాత్రంగా పోటీ జరుగుచున్నది. శ్రీ ఎం. కె. వి. రెడ్డి విజయం తథ్యమని బుజువైనది.

నంద్యాలలో పెండేకంటి, అసిఫ్‌పాషా మధ్య పోటీ

నంద్యాల లోకసభ నియోజకవర్గంలో సీనియర్ పార్లమెంటేరియన్ శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగాను, మాజీమంత్రి శ్రీ అసిఫ్‌పాషా, కాంగ్రెస్ (యు) అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

శ్రీ పెండేకంటి ఒకప్పుడు శ్రీ నీలం సంజీవరెడ్డికి సన్నిహితుడుగా వుండేవారు. 1977 ఎన్నికలలో ఇద్దరి మధ్య పోటీ జరిగింది. తిరిగి శ్రీ సంజీవరెడ్డి, భారత రాష్ట్రపతిగా ఎన్నిక కావడం వలన 1978 లో లోకసభ ఉపఎన్నిక జరిగింది. అయితే శ్రీ పెండేకంటి జనతా అభ్యర్థిగా శ్రీ గామాగోను వోడించి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా గెలుపొందారు.

నీలిబ్రదర్సు గాక ఇండిపెండెంటుగా శ్రీయుతులు పి. సుబ్బారావు, పి. శంకరరెడ్డి, నూకల వెంకటసుబ్బయ్య పోటీ చేస్తున్నారు.

నంద్యాల లోకసభ నియోజకవర్గంలో లోకసభ ఎన్నికలతో పాటు, కోయిలకుంట, ఆళగడ్డ శాసనసభా ఉపఎన్నికలు కూడా జరుగుచున్నవి. ఈ నియోజకవర్గంలో నంది కొట్కూరు, పాణ్యం, ఆత్మకూరు, కోయిలకుంట, ఆళగడ్డ, నంద్యాల, గిద్దలూరు శాసనసభా నియోజక వర్గాలు కలవు. మొత్తం 7,37,527 వోటరులో 3,75,122 మంది స్త్రీలు, 3,61,395 పురుషులు కలరు.

ఈ నియోజకవర్గంలోని ఏడు శాసనసభా నియోజకవర్గంలో "రెడ్డి కులానికి చెందిన వారే శాసనసభ్యులుగా ఎన్నికై నారు. వారిలో శ్రీ ఎ. వెంకటరెడ్డి, శ్రీ టి. శేషతయన రెడ్డి మాత్రమే (కాంగ్రెస్—ఐ) గెలుపొందినారు. ఆళగడ్డ నియోజకవర్గంలో ఇండిపెండెంటు అభ్యర్థిగా గెలుపొందిన శ్రీ జి. తిమ్మారెడ్డి ఇటీవలనే కాంగ్రెస్—ఐ లో చేరారు. కాని దురదృష్టవశాత్తు మరణించాడు. మిగతా వారంతా జనతాపార్టీ టిక్కెట్టుపై గెలుపొందారు. కోయిలకుంట శాసనసభ్యుడు శ్రీ కె. అంకిరెడ్డి ఇటీవల మరణించాడు. మిగతా ముగ్గురు శాసనసభ్యులలో శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం), శ్రీ బోజ్జా వెంకటరెడ్డి (నంద్యాల) ఇటీవలనే కాంగ్రెస్(ఐ)లో చేరారు. శ్రీ పిదరల రంగారెడ్డి (గిద్దలూరు) విరోధులో వున్నారు.

ఈ నియోజకవర్గంలో రెడ్డి కులానికి చెందిన వారి ప్రాబల్యం అధికంగా కనబడుతుంది. అనగా మొత్తం వోటర్లలో దాదాపు లక్ష, 50 వేల రెడ్డి వోటర్లు, హరిజనులు లక్ష, పది వేలు, ముస్లిలు 80 వేలు, వైశ్యులు 60,000 మంది, మిగతా వోటర్లు మిగతా కులాలవారికి చెందినవారు కలరు.

ఈ నియోజకవర్గంలో పేరుకు ఆరుగురు పోటీ చేసినా, పోటీ మాత్రం శ్రీ పెండేకంటి (శ్రీ అసిఫ్‌పాషాల మధ్యనే కనబడుచున్నది.

శ్రీ పెండేకంటి పక్షాన రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ ఏ. వెంగళరెడ్డి, (వదేశ్ కాంగ్రెస్ (ఐ) వాయకులు, శాసనసభ్యులు ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో జనతా పార్టీ నుండి ఇటీవల కాంగ్రెస్ (ఐ)లో చేరిన శాసనసభ్యులు వర్గం వారు అనగా మాజీ మంత్రి అధ్యక్షులు కాంగ్రెస్ (ఐ)లో ఇంత వరకు చేరలేదు.

నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలో చీలిక వచ్చింది. అంతేకాదు ఆళగడ్డ, కోయిలకుంట శాసనసభ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరుగుచున్నందున ఆ నియోజక వర్గంలో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థుల బలం (శ్రీ పెండేకంటికి కలుగుతుంది. ప్రతిపోట కాంగ్రెస్(ఐ)కి మెజారిటీ రాగలదని శ్రీ పెండేకంటి అభిమానులు చెప్పుచున్నారు.

కాంగ్రెస్ (యు) అభ్యర్థి శ్రీ అసిఫ్‌పాషా పక్షాన మాజీమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గ్రామాలకు వెళి ప్రచారం చేస్తున్నారు. ఇదివరలో జనతాపార్టీకి చేసిన నాయకులు ఇప్పుడు శ్రీ పాషాకు మద్దతునిస్తున్నారని ప్రకటించారు.

ఇక్కడ కాంగ్రెస్ (ఐ) అభ్యర్థికి ఏదైనా ప్రచార లోపం జరిగితే అది కాంగ్రెస్ (ఐ) విద్రోహ వర్గాలు గానే జరుగగలి అని కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు అంటున్నారు.

మిగతా అభ్యర్థులు ప్రచారం నంద్యాల పట్టణానికే పరిమితంగా కనబడుచున్నది.

కోయిలకుంట శాసనసభా ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి. శేషతయన రెడ్డి గెలవాలని అభిలషించుచుంటుంది. కారణం ఖ్యాతి అతిశయించే అవకాశాలుంగాయి.

నంద్యాల—వ్యావసాయికంగా, శారీరకంగా, బాగుపడేదిగల. విశ్రాంతి దినమైనా పోయి చిక్కదు. పలువస్తు వ్యాపారస్తులకు క్షేమం, లాభముంటుంది.

ధనుస్సు—క్రీడారంగంలో, మీకు ఖ్యాతి లభిస్తుంది. మీ కనువ్యాపారం, మీ వ్యాపారం అనుకూలప్రదం. పరులకిచ్చి, నారచిన ఎప్పుడు లాంటికి చేరే మార్గం మున్నది.

మకరం—రాజకీయవాదులకు, చలన చిత్ర రంగన్ని నమ్ముకున్నవారికి మంచి ఫలితాలు అగోచరాలు చిక్కుతాయి. ధనదాయం అప్రయత్నంగా సమకూరుతుంది.

కుంభం—విపరీతమైన పనులు సేరణ, పరలేవైనా సమకూర్చుకోవాని అభిలషిస్తుంటుంది. కారణం ఖ్యాతి అతిశయించే అవకాశాలుంగాయి.

మీనం—మీ ఆరోగ్యం బాగుంటుంది. సంఘ గౌరవం అతిశయిస్తుంది. కృషితోనం చేయుకండి. అత్యుత్సాహపడి అనర్థకం కల్గించ జాచినా, గురుగ్రహాలు కూలత, అనుగ్రహంగలదు. రాజకీయవాదులకు పదవకాశాలుంటాయి. శ్రమపేక్షి అధిక పనులు సాధించుకొంటారు. 29 తా. అత్యుత్తమదినం.

* మీనం : [పూ. భా. ఉత్తర భాద్రపదం, రేవతి]

ఆరోగ్యం శ్రద్ధగా చూసుకోండి. కోర్టు మామలుపులకు మీరు అవకాశాలు ఇచ్చుకుంటారు. స్థిరాస్తి విషయంలో తగాదాలుండవచ్చు. అధికంగా ఆదాయాన్ని జాగ్రత్తగా కాపాడుకోండి. బంధువుల తాకిడి ఈ వారం అధికం. రాజకీయ తామలకు పదవకాశాలు ఈ వారంలో ఉంటాయి. 29 తా. ప్రతిష్ఠ పెరుగుతుంది.

విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

ఆళగడ్డ శాసనసభ

ఇకపోతే ఆళగడ్డ శాసనసభా నియోజకవర్గంలో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ జి. ప్రతాపరెడ్డి, ఇండిపెండెంటు అభ్యర్థి మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి నువ్వనే తీవ్ర పోటీగా కనబడుచున్నారు.

కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ జి. ప్రతాపరెడ్డి, ఇటీవల మరణించిన శాసనసభ్యుడు శ్రీ జి. తిమ్మారెడ్డి పుత్రుడు, పట్టభద్రుడు, వయస్సు 29 సంవత్సరాలు. ఎన్నికలకు కొత్తే కాని, రాజకీయంలో తండ్రి వెంటు లిరిగి అనుభవం గడించాడు. గత ఎన్నికల్లో తండ్రి గెలుపుకు కారకుడు శ్రీ ప్రతాపరెడ్డి అని వారి అభిమానులు చెప్పుచున్నారు. వారి తండ్రిపై అభిమానంలోను, కాంగ్రెస్(ఐ) పార్టీపై వుండే అభిమానంతో శ్రీ ప్రతాపరెడ్డి విజయావకాశాలు అధికంగా వున్నట్లు శ్రీ ప్రతాపరెడ్డి అభిమానులు అంటున్నారు.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నారు. గత 1962 ఎన్నికల నుండి ఆళగడ్డ శాసనసభకు కాంగ్రెస్ పార్టీ తరపున ఏ అభ్యర్థి గెలువ లేదని, ప్రతి ఎన్నికల్లో ఇండిపెండెంటు అభ్యర్థి గెలిచాడని నమ్మకం వున్నదని అయన వర్గం వారు అంటున్నారు. ఏమైనప్పటికి పోటీ చాల తీవ్రంగా వుంటుందని, జిల్లాలోని ప్రజలంతా ఆ నియోజకవర్గ ఎన్నికల పైనే గమనిస్తున్నారు.

మిగతా అభ్యర్థులు శ్రీ సి. సుందరయ్య, ఎం. రామగోవిందరెడ్డి, ఎస్. నంజపరెడ్డి నామమాత్రంగా పోటీ చేస్తున్నారు. అల్లగడ్డ నియోజకవర్గంలో పార్టీల ప్రభావం కంటె కేవలం వ్యక్తిగత ప్రచారాలే అధికంగా కనబడుచున్నవి. కులాల ప్రాతినిధ్యం కంటె వర్గాల ప్రాతినిధ్యం ఎక్కువగా కనబడుచున్నది.

ఈ నియోజకవర్గంలో హేమాహేమీలు మధ్య జరుగుచున్న ఎన్నికల పోరాటంలో విజయం ఎవరిని వరిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

—ఆంధ్రపత్రిక విలేకరి

వారఫలాలు

23-12-1979 ఆదివారం మొదలు 29-12-1979 శనివారం తరకు.

* మేషం : [అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి] ఆర్థిక విషయాలలో, కృషి ఉద్యోగాలలో జాగరూకతతో, ముఖ్యమైన పత్రాలు అందుకొనుటకు అవకాశాలున్నవి. ఉత్సాహం, ఆనందాతిశయం, మనశ్శాంతికి అవకాశాలున్నవి. ధనలాభం. శుభవార్తలు. తరచు మంచికి స్నేహితుల సహకారం. గౌరవప్రతిష్ఠలు, పెరుగుతాయి. సర్వజనులతో సంతోషం దినం.

* వృషభం : [కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ, 1, 2 పా]

ఆరోగ్యలోపంలేదు. అన్ని విధాల మంచిగా గడుస్తుంది. అంచే ఖర్చులు కూడా సంతోషమే కాగా వుంటుంది. భూములు, ఇండ్లు, కాలనీలలో, మీకు అనుకూలత గలదు. మీరు కోరు చెందే ఉత్తమ కార్యాలు చేయగలరు. 26 తా. మీకు ప్రయత్నించిన కార్యం అనుకూలంగా పరిణమిస్తుంది.

* మిథునం : [మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా]

చాల దినాలుగా మీకు పరిచయమైన వారు, హితులుగా మీరు పరిగణించేవారు అపకారం తలపెట్టనున్నారు. ఒకగంట గడ్డు నిండి మెలగండి. వ్యాపార, వృత్తి, ఉద్యోగాలలో కృషి చేసేవారికి లాభదాయకమైన వారం. కుటుంబంలో కొంతకాలంగా ఆశాంతి కారకమైన సమస్యలు ఒక విధంగా పరిష్కారమవుతవి. రాజకీయ వాదులకు 27 తా. వారి ప్రశస్తం.

* కర్కాటకం : [పునర్వసు, పుష్యమి 4 పా, అశ్లేష]

చాల విధాల సంపాదన సంభవమయి, ఒక మొత్తం చేతికి అందింది గదా! అని అనందిస్తారు. కళారంగంలో గౌరవం, ద్రవ్యాదాయమున్నది. ఆప్త మిత్రుడో, మీపై అధికారియో, మీకు ధనం చేకూర్చజూస్తారు. ఏవయినా కుటుంబ కలతలున్నా సమసిపోవవి. 26 తా. మీ వృత్తి, ఉద్యోగ విషయాలలో సంతోషకరమైన వార్త మీ గరురు.

* సింహం : [మఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

మీ బంధువులు కొన్ని చిక్కులు కల్గించ ప్రయత్నిస్తారు. వారికి తోడు నమ్మిన మిత్రులు కూడా మీకు చికాకు గల్గించ నున్నారు. ఆ విషయంలో హుషారుగా నుండవలె. వ్యాపారస్తులకు లాభం, కాయితాలు వ్యాపారం ఫలించదు. ఆరోగ్యలోపంలేదు. 25 తా. న తలంచిన కార్యం సఫలమగుతుంది.

* కన్య : [ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2, పా]

చిక్కులున్నాయి. ఆరోగ్యలోపమున్నది. ఉద్యోగంలో పొరపాట్లు జరుగకచ్చు. మీమాటలన, పెద్దగా అపకారం జరుగదు. శ్రమించేవారు గదా అని అధికారులు అభిమానముంటుంది. వ్యాపార విషయంలో, లోపంరాదు. 28 తా. ప్రయత్నలోపం లేకున్న కార్య సాధ్యంగలదు.

* తుల : [చిత్త 3, 4, పా, స్వాతి విశాఖ 1, 2, 3 పా.]

మీరు ఎంతప్రశాంతంగా ఉంటే, ఎంత సౌకర్యతో, కార్యాచరణ చేస్తే అంత లాభం మీకే ఉంటుంది. శుభ కార్యాలోచనలు గావుటాయి. అత్మీయుల అనారోగ్య విషయంలో అశ్రద్ధ తగదు. వ్యాపారస్తులకు లాభదాయక వారం. కొందరికి వాహనాలు కొనగోలు చేసే అవకాశమున్నది. కొందరికి వాహన ప్రమాదం సంభవం. 27 తా. ఉత్తమదినం.

* వృశ్చికం : [విశాఖ 4 పా, అనూరాధ జ్యేష్ఠ]

విజయకాలం. ఉత్సాహంతో ముందుకు పోగలిగితారు. రాజకీయ వాదులకు, అనుకూలతగలదు. మంచి అవకాశ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ అండ్ పవర్ (పి. డబ్ల్యు) డిపార్ట్‌మెంట్

మూసారం టెండింగ్ ఇంజినీరు వారి కార్యాలయము.

జి. బి. సి. సర్కిల్, నెం. 1, ధవళేశ్వరం. (తూ. గో. జిల్లా)

ఈ కార్యాలయపు టెండరు నోటీసు

నెం. 4/79—80. తేది : 26—10—79 నకు **సవరణ**

పై నోటీసును పాక్షికంగా సవరించుటకు ఎగా క్రింది విధంగా ప్రకటించదమైనది.

1. టెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తులు అందుకొనుట ఆఖరు తేది : 27—12—79.
2. టెండరు డాక్యుమెంట్లు జారీ 20—11—79 నుండి 28—12—79 వరకు.
3. టెండర్లు తెరువబడు తేది (మార్పు లేదు) 28—12—79.

టెండరు నోటీసు నందలి మిగిలిన విషయాలలో మార్పులేక యథాతథంగా వుండును.

(సం) బి. మల్లిఖార్జునరావు
మూసారం టెండింగ్ ఇంజినీర్,
జి. బి. సి. సర్కిల్ 1 / ధవళేశ్వరం.

DIPR No. 1243/C2/Advt/79.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సాంఘిక సంక్షేమ శాఖ-చిత్తూరు

ఆర్. సి. నెంబరు : బి/397/79 తేది. 20—11—79

టెండరు నోటీసు

నీలుచేసిన టెండర్లు క్రింద కనుబరచిన వస్తువులను సప్లయి చేయుటకు కోరడమైనది. దరఖాస్తు ఫారములు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి, (సాధారణ) కార్యాలయము నుండి పొందవచ్చును. దరఖాస్తునకు రూ. 5—00లు అక్షరాలా అయిదు రూపాయలును ఈ దిగువ తెలిపిన రుసుము ఇజారాలో [illegible] దరఖాస్తునకు జతపరచి పంపవలెను.

"088, సోషియల్ సెక్యూరిటీ అండ్ వెల్‌ఫేర్" అధిక శీర్షిక
"Social Security & Welfare" other Receipts

వివరము.	సరఫరా చేయు వలసిన పరిమితి.	చెల్లించ వలసిన ధరావతు మొత్తము. రూ.
జిల్లాలోని 66 సాంఘికసంక్షేమ,మరియు ఆశ్రమ పాఠశాలలకు అవసరమైన తగరము, పనిముట్లు, పరికరములకు సంబంధించిన కట్టెలు సరఫరా చేయుట.	100టన్నుల కట్టెలు.	2,000

దరఖాస్తులను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి (సాధారణ) చిత్తూరువారికి తేది : 31—12—1979న సాయంకాలము 5—00 గంటలలోగా పంపవలెను. అటు పైన వచ్చు దరఖాస్తులు పరిశీలన చేయబడవు. టెండర్లు అదేరోజు సాయంకాలము 4—00 గంటలకు జిల్లా కొనుగోలు కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు జిల్లా జాయింటు కలెక్టరు గారి సమక్షమున గాని, వారిచే అనుమతింపబడిన వారిచేగాని పరిశీలన చేయబడును. టెండరులు పూర్తిగానీ, లేక పాక్షికముగా గాని కారణములను తెలుపకనే నిరాకరించుటకు లేక మంజూరు చేయుటకు అధికారము కలిగియుండెదరు.

కట్టెలను సరఫరా చేయుటకు షరతులను దరఖాస్తునందు పొందుపరచబడి ఉన్నవి.

యు. సుబ్రమణ్యం — సం. తా. మునిరత్నం

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి (సాధారణ, చిత్తూరు) — చైర్మన్ డిస్ట్రిక్ట్ పర్చేజ్ కమిటీ, చిత్తూరు.

DIPR/1235/C2/Advt/79

ప్రకటన

ఎండోమెంట్సుడిపార్టుమెంట్ — హైదరాబాద్ — కమీషనర్

వారి D. Dis. No. M 2. 45093 79 తేది 9—7—79.

మేనేజింగ్ ట్రస్టీ — శ్రీ మదన గోపాలస్వామివారు దేవస్థానము, చిట్టవరం గ్రామం, నర్సాపురము తాలూకా — వశిష్ట గోదావరి జిల్లావారు ఈ దేవాలయమునకు సంబంధించి ఈ క్రింది షెడ్యూలులో ఇవ్వబడిన భూములను పట్టములోని సెక్షను 74 [1] క్రింద బహిరంగ వేలములో ఏలూరు దేవాదాయ ధర్మాదాయ అసిస్టెంట్ కమీషనరువారి సమక్షములో వారు దేవస్థానం మేనేజింగ్ ట్రస్టీగారిచే ది 9-1-1980 తేది ఉదయం 11 గంటలకు చిట్టవరం గ్రామంలోనిదరు దేవాలయం అవరణయందు అమ్మబడును.

షెడ్యూలు

క్ర. సం.	గ్రామం పేరు & తాలూకా & జిల్లా	ఆర్.ఎస్. నెం.	విస్తీర్ణం ఎ.సెం.	పరిహద్దులు
1.	చిట్టవరంగ్రామం నర్సాపురం తా. వె.గో. జిల్లా	241	1—16 మాగాణి	తూర్పు : వంట బోదె పడమర : పెద్దింటి గోపాలాచార్యులు భూమి. దక్షిణం : కుడువూడి నాగభూషణం భూమి ఉత్తరం : వంట కాలువ
	—డిటో—	226/1	5—24 మెట్ట	తూర్పు : పరిమి సత్యనారాయణ భూమి పడమర : నున్నబోయిన తాతయ్య భూమి దక్షిణం : దేవస్థానం భూమి ఉత్తరం: శ్రీ గునిపెట్టి వెంకన్న వగైరా భూమి
	—డిటో—	226/2	2—40 మెట్ట	తూర్పు : పరిమి సత్యన్నారాయణ భూమి పడమర : నున్నబోయిన తాతయ్యభూమి దక్షిణం : —డిటో— ఉత్తరం : దేవస్థానం భూమి
	—డిటో—	163/2	2—10 మాగాణి	తూర్పు : పొరంబోకు స్థలం పడమర : శ్రీ పాలంకి సీతారామయ్యభూమి దక్షిణం : మురుగు కాలువ ఉత్తరం : పొరంబోకు స్థలం
5.	—డిటో—	244	2—41 మెట్ట	తూర్పు : పుంత దక్షిణం : పెద్దింటిగోపాలాచార్యులుభూమి పడమర : వంట బోదె ఉత్తరం : కుడువూడి నాగభూషణం వగైరా భూమి
6.	—డిటో—	238/4	0—98 మెట్ట	తూర్పు : వంట బోదె పడమర : కోళ్ల వర్రింహమూర్తి భూమి దక్షిణం : వంట కాలువ ఉత్తరం : శ్రీ కోళ్ల వంద్రరావు వగైరాల భూమి.
7.	—డిటో—	104/A3	1—00 మెట్ట	తూర్పు : విప్పా మాణిక్యాలరావు భూమి పడమర : గొల్లమందల వార్లెన్ భూమి ఉత్తరం : మురుగు కాలువ మరియు వంట బోదె దక్షిణం : శ్రీ విప్పా మాణిక్యాలరావుభూమి

ఈ క్రింది షరతులకు లోబడి పాటలో పాల్గొనవలెను:—

1. పాటకు ముందుగా రూ. 1000 ల ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలెను.
2. పాట కాలమందు ముందుగా తమకు గల స్థితిగతులు వగైరాలు తెలుపు సార్టిఫికేట్ గ్రామాధికారుల వద్ద నుండి తీసికొని దాఖలు చేసి పాటలో పాల్గొనవలెను.
3. పాట అయిన వెంటనే హెచ్చు పాటదారు పాట పాడిన మొత్తములో 1/4 వంతు సొమ్ము చెల్లించవలెను.
4. శ్రీ దేవాదాయ ధర్మాదాయ కమీషనరు, హైదరాబాదు వారు పాట శాయపరచినట్లు తెలియవరచిన 15 దినములలో ధరావతులు వగైరాలు పోను సొమ్ము మొత్తము చెల్లించి హెచ్చు పాటదారే తన సొంత ఖర్చున స్థావరులు వగైరాలను తెచ్చుకొని రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెను.

చిట్టవరం, 18—79. [సం] చల్లా రాజా, మేనేజింగు ట్రస్టి, శ్రీ మదన గోపాలస్వామివారి దేవస్థానం.

కావలెను

మా ఆధునికమైన ఫోటో స్టుడియోలో పని నేర్చుకొనుటకు పని చేయుటకు, ఉత్సాహవంతులైన కనీసం 10వ తరగతి చదివిన యువతీ యువకులు తమ దరఖాస్తులతో తేది 30.12.79 ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ దిగువ ఎడ్రసుగల స్టుడియోకు రాగలందులకు కోరుచున్నాము.

వీరన్న స్టుడియో,
గార్నరు పేట, విజయవాడ—2.

[illegible]



హస్త ప్రతిభాగం, అంగరక్షణ అత్యధిక అవసర కాలములందు అవయవాన్ని తొలగించుట, పక్షవాతకత్వము, పోలియోకత్వము, పక్షవాతాధిక్యత, పోలియోకత్వ మూడాన్నిక్యంతోయడమును, పరిశీలనము(ఆర్థ్రమూర్తి వ్యాధులు అవరోధన్ లేకుండు రండి.

డా॥ దేవరం. భాస్కర్
మార్కాపురం సుధీ వర్క్ కెమిస్ట్

[illegible] రోడ్ లైన్, బ్రాడీపేట్, గుంటూరు.

వేలం ప్రకటన

కాలపరిమితి గడిచినప్పటికిపిడింపబడని పద్దులు.

1] పుక్‌రాజ్ ధర్మచంద్ ఖైన్ & కో., పాన్ బ్రోకర్, 4/66 పోస్టాఫీసు రోడ్డు, రేణిగుంటవారి తాలూకు కాల పరిమితి గడిచినప్పటికి విడిపించని పద్దులు పేలు కేటు భాగములో వివరించిన ప్రకారం 2—1—80 తేది ఉదయం గం. 10ం నుండి 4/64, పోస్టాఫీసురోడ్డు, రేణిగుంటలో బహిరంగముగా వేలము జరుపబడును.

2] బయిలక్ష్మి పాన్ బ్రోకర్, 7/156, బజారు వీధి, గూడూరు వారి తాలూకు కాల పరిమితి గడచినప్పటికి విడిపించని పద్దులు పేలు కేటులాగులోవివరించిన ప్రకారం 4—1—80 తేది ఉదయం గం. 10ం నుండి 7/156, బజారు వీధి, గూడూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

గమనిక :— పై వేలములకు సంబంధము గల ఆస్తులకు సంబంధించి ఆర్డర్ ఆర్డర్ ఉన్నను తగు నివర్తనములు నూనిన వారి పద్దులు వేలము నుండి మినహాయించబడును.

కె. వి. రామకృష్ణరావు,
ప్రభుత్వముల నుమతించిన వేలముదారు
11/268, పంజాపేట, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ మరియు పవర్ డిపార్టుమెంటు

శ్రీశైలం ప్రాజెక్టు—సివిల్ సర్కిల్

టెండరు నోటీసు నెం. 6 SE/79-80

శ్రీశైలం ప్రాజెక్టు పవర్ హౌస్ యొక్క కొండపైన ముఖద్వారం ఉంచున్న పాలు నోరకు డిస్టర్బెన్స్ కేజుల్ సరఫరాచేసి బిగించు పనికి.

పై పనిదారులచిన టెండరు నోటీసులో గల షరతులు ఈ దిగువ సవరింపబడిన విధముగా పాడిగించబడ్డవి.

క్రమ సం.	అంశములు.	తారీఖులు.
1.	టెండరు దాఖలుకొనుటకు చివరితేది.	4—3—1980. 4.00గం.లవరకు
2.	టెండరు ఫారములకు దరఖాస్తులు దాఖలుకొనుటకు చివరితేది	31—1—1980.
3.	టెండరు ఫారములు ఇచ్చు కాలము —	6—2—1980 నుండి 20.2.1980 వరకు.

మిగిలిన యితర షరతులలో ఎట్టి మార్పులులేవు.

ఎమ్. జయరామన్
చీఫ్ ఇంజినీర్,
సివిల్ సర్కిల్.
శ్రీశైలం ప్రాజెక్టు.

శ్రీశైలం డాం: పోస్టు
తేది : 13—12—1979.

DIPR No 1228/C2/Advt/79

కదిరి పురపాలక సంఘము

మునిసిపల్ ఆఫీసు, కదిరి

ఆర్. సి. నెం. 2702/78.బి1, తేది : 10—12—1979.

టెండరు ప్రకటన

ఈ దిగువ నుదహరించిన పనులను నిర్వహించుటకు గాను నిర్ణీత ఫారములలో సీలువేసి బడిన టెండర్లు మునిసిపల్ కమీషనరు గారిచే తేది: 28-12—79వ సాయంత్రము 4.00 గంటల వరకూ స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు లేదా వారి అధికారము పొందిన ఏజంట్ల సమక్షములో కమీషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచేగానీ తెరువబడును. టెండరు డిపాజిటు మరియు షెడ్యూలుఖరీదు తేది : 26—12—79వ సాయంత్రము 4—30 గంటల లోపల గానీ అంతకు ముందుగా గానీ మునిసిపల్ ఖజానాలో చెల్లించి షెడ్యూలు ఫారములు పొందవచ్చును.

గమనిక

1. చెక్కులు, డ్రాఫ్టులూ అంగీకరించ బడవు.
2. ధరావతు చెల్లించని టెండర్లు పరిశీలించ బడవు.
3. నిర్ణీత కాలములో రాని టెండర్లు నిరాకరించబడును.
4. రేట్లు అంకెలలోనూ అక్షరములలోనూ వ్రాయవలెను.
5. షెడ్యూలులోని ప్రతిఅంశమునకు రేటు తెలుపవలెను.
6. కండిషనల్ టెండర్లు తిరస్కరించ బడును.

క్రమ సం.	పనివివరము.	ఎస్టిమేటు మొత్తము	షెడ్యూలు ఖరీదు	టెండరు ధరావతు	కంట్రాక్టరు గ్రేడు
		రూ.లు.	రూ.లు.	రూ.లు.	
1.	నల్లగుట్ట ఏరియాలో సిమెంటు కాంక్రీటు రోడ్లు వేయుట.	37,500	10	1,875	1 నుండి 3వ శ్రేణి వరకు
2.	కొత్త హరిజనవాడలో డబ్ల్యు బి. యు. రోడ్లు నిర్మించుట.	1,45,000	10	7,250	1వ శ్రేణి.
3.	నల గుట్ట ఏరియాలో మురుగు కాలువలు, మోరీలు, నిర్మించుట.	89,500	10	4,475	1 నుండి 2 వరకు.
4.	కొత్త హరిజనవాడలో మురుగు కాలువలు, మోరీలు,నిర్మించుట.	1,52,700	10	7,635	1వ శ్రేణి.

సం.,
కమీషనరు మరియు ప్రత్యేకాధికారి.
కదిరి పురపాలక సంఘము.

తేది : 10—12—1979,
కదిరి.

DIPR No. 156/C5/Advt/79

వావిలి కార్పొరేట్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్

వాసవీనగర్, 6—1—91, సెక్రటేరియట్ రోడ్, హైదరాబాదు—500004

1980 ఐఏఎస్ పరీక్షలకు ఉత్తమమైన బోధన

అర్హతలు గల్గివున్న వైశ్య అభ్యర్థులకు ఉత్తమ మార్గదర్శకత్వం క్రింద పై పంక్తిలో బోధన తరగతులు ఏర్పాటు చేయబడినవి. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని వార్తాపత్రికలలో తేది : 1—12—1979 నాడు ప్రచురింపబడి వున్న ప్రకటనలో తెల్పి వున్న నిర్ణీత ఫారంలో సెక్రటరీ, యు. పి. ఎస్. సి., న్యూఢిల్లీ వారికి తేది : 14—1—1980 నాడు లేక అంతకు ముందుగా చేరునట్లు దరఖాస్తులు చేయవచ్చును.

బోధనను పొందగోరు అభ్యర్థులు తమ టెస్టిమోనియల్స్ మరియు పూర్తి బయోడెటాను జతపరుచుతూ దరఖాస్తులు తమజిల్లా వైశ్యసంఘాల ద్వారా పై పంక్తికు తేది : 15—1—1980కు ముందుగా చేరునట్లు పంపవలెను. ఈ పంక్తిచే ప్రాథమిక మరియు ఆఖరు పరీక్షల కొరకు ఉచితంగా ఉత్తమమైన బోధన ఇవ్వబడును. అర్హులైన అభ్యర్థులకు ఉచితంగా నివాసం, మరియు భోజన వసతి కల్పించ బడును.

పరిశోధకులు మీకు పరిచయం

Dr. RAI (DEXSPECIALIST)

భారత ప్రఖ్యాత నేత్ర నిపుణులు డా॥ రాయ్ గారు 30 సంవత్సరముల అనుభవముతో అత్యుత్తమ గుప్త రోగములకు, అద్భుతమైన, శాశ్వతమైన చికిత్సలు చేయుదురు. జీవితములో ఆరోగ్యమునకు, యవ్వనమునకు, అధునాతన బిద్యుత్ పరికరములతో ఉత్తమ చికిత్సలు చేయుదురు.

సమయం ఉదయం: 8-00 గంటలనుండి 1-00 గంటవరకు
సాయంత్రం: 4-00 గంటలనుండి 8-30 గంటవరకు
* ఆదివారం సెలవు లేదు *

రాయ్ మెడికల్ హాల్
సికింద్రాబాద్ PHONE 76795

కాలి, నీరు కలుషితం కాకుండా నివారించడంకోసం అవసరమైన అన్ని రక్షణచర్యలు మేం తీసుకుంటున్నాం. అత్యంతావసరమైన మా పరిశ్రమ పురోభివృద్ధిని మేం కాంక్షిస్తున్నాం. కాని మా ఆరోగ్యాలను భంగం కలిగించే రీతిలో పరిశ్రమాభివృద్ధిని మేం కోరుకోవటంలేదు.
లేదు. ఎప్పటికీ అలా కాదు.
తూలండి. జలవాయు కాలుష్య నివారణకోసం మేం చేపట్టిన రక్షణ చర్యలను ఒకసారి పరికించండి.

రద్దు పదార్థాలు

- రద్దు పదార్థాలను తొలగించే విధానం కోసం అతి తక్కువ ఖరీదు యంత్రాన్ని అమర్చి మేం వ్యయాన్ని తగ్గించుకుని వుండేవాళ్ళం. కాని మేం అలా చెయ్యలేదు. సుమారు 80 లక్షల రూపాయలు వ్యయంచేసి పాంకేతికంగా, సాంస్కృతిక విధానంలో రూపొందించబడిన అత్యంతాధునికమైన యంత్రాన్ని మేం అమర్చాము. మా కర్మాగారం క్రొత్త పరిశ్రమే అయినప్పటికీ కూడా భారీ పెట్టుబడులు పెట్టి మేం యంత్రాలను అమర్చాము. భారీ పెట్టుబడులతో అధునిక యంత్రాలను ఏర్పాటు చేయడంవలన వుత్పత్తివ్యయం పెరిగింది.
  మా పరిశ్రమతో తుల్యమైన శక్తిగల యితర కర్మాగారాలతో పోల్చి చూస్తే వాటికంటె మాకు ఉత్పత్తివ్యయం అదనంగా టన్నుకి రూ. 2200/- లు ఎక్కువే అవుతోంది. కారణం ప్రజారోగ్యమే మా ప్రధాన ధ్యేయం కాబట్టి యీ అమిత వ్యయాన్ని భరిస్తున్నాం. అమిత వ్యయమే అయినప్పటికీ కూడా ఉత్తమ నాణ్యతగల యంత్రాలను మేం ఏర్పాటు చేశాము.
- సరిఅయిన విధానంలో రద్దుపదార్థాలు బాలావరకు తిరిగి తోడబడి భస్మం చేయబడుతున్నాయి. మిగిలిన యే కొద్దిపాటి రద్దులు మాత్రమే తుంగభద్రా నదిలోనికి విడిచిపెట్ట బడుతున్నాయి. కాని అవి బి.ఎస్.ఐ ప్రమాణాలకు అనుగుణ్యంగా సరిఅయిన విధానంలో శుభ్రపరచడంవలన వడపోతవలన నదీజలాలు కలుషితం కావు.
- పరిశ్రమలో సంభవించిన విద్యుత్ అవరోధాలవలన, యితర అవరోధాలవలన యేర్పడిన స్పిల్లేజీలు (జల్లించి వచ్చిన నీరు) ప్రత్యేకంగా నిర్మించబడిన తొట్టెలలోనికి, కొలనులలోనికి సేకరించబడుతున్నాయి. అవి సరియైన విధానంలో తిరిగి వెనుకకు తోడబడుతున్నాయే తప్ప నదీజలాలలోనికి విడిచిపెట్టబడటం లేదు.
- సమర్థులయిన రసాయనిక శాస్త్రజ్ఞులు, నిర్వాహకులు ఎల్లవేళలా పరిశ్రమను పర్యవేక్షించడంవలన, పరిశ్రమను నడుపుటవలన విశ్వసయోగ్యమైన జలాలుమాత్రమే నదిలోనికి విడిచిపెట్ట బడుతున్నాయి.

వాసన

- దుర్గంధాన్ని అరికట్టడంకోసం, బై ప్రొడక్ట్ లో అవిర్లు ద్రవరూపంగా మార్చబడి తగు విధానంలో తిరిగి వుపయోగించబడుతున్నాయి.
- సాంకేతికంగా, సాంస్కృతికంగా ప్రపంచంలోకెల్లా అత్యుత్తమమైన యీ విధానాన్నే మేం స్వీకరించి, అనుసరిస్తున్నాం.
  ఈ యూనిట్‌ను నెలకొల్పడానికి పూర్తిస్థాయి గాలివీచే దిశలను మేం బాగా పరిశీలించాం.
- సంవత్సర కాలంలో పది నెలలకంటె ఎక్కువకాలమే గాడ్పులు పట్టణప్రాంతాలపై వ్యాపించవు. ఈనాడు యితువంటివాటి నీవే రెండు నెలలకాలం మాత్రమే యీ వాయువులు పట్టణంపైన వీస్తున్నాయి.

వందేళ్లు తొలగిపోయాయి అనుకుంటాం? మీ వందేళ్లు యింకా నివృత్తి కాకపోతే మీఅంతట మీరే చూసి తెలుసుకోవటం కోసం మా పరిశ్రమకు విచ్చేయమని స్వాగతం చెపుతున్నాం. మీరు మా పొరుగువారే కదా ! రండి !!
రద్దుపదార్థాల నివారణ విధానంకోసం, దుర్వాసనను నిరోధించడంకోసం మీరు యింకా ఏదైనా ఉత్తమ పద్ధతిని సూచిస్తే ఉత్తమ సలహాకు రు. 1000/-ల వగదు బహుమతిని మేం అందజేస్తాం. ఒక నెలలోగా మా మానవ లమ జనరల్ మేనేజర్ (టెక్నికల్)కు పంపించండి.

శ్రీ రాయలసీమ పేపర్ మిల్స్ లిమిటెడ్
వసంతనగర్ కర్నూలు-518004

పరిశుభ్రమైన పరిసరాలుగల పరిశ్రమ · శ్రీ రాయలసీమ పేపర్ మిల్స్

ఎవరు పట్టించుకుంటున్నారు ?
మేము జాగ్రత్త వహిస్తున్నాము

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor : S. Radhakrishna, Phones : 3[illegible]



గ్రామ్స్ : సేవింగ్. పి. బి. నెం. 47 ఫోన్: 4411

ఆంధ్రప్రదేశ్
సేవింగ్ & ఫైనాన్స్
8-24-105, మెయిన్‌రోడ్,
రాజమండ్రి-533 101

తేది 16—12—1979 సా. 2—00 గంటలకు మా హెడ్ ఆఫీసు రాజమండ్రి నందు, పుర్వపముఖులు మరియు క్రింది పేజీలో సమ్మతములోఈ క్రింది గ్రూపులన్నిటికి డ్రాలు తీయబడినవి.

1. గౌతమి 45వ డ్రా :
మొదటి బహుమతి : రు. 25,000 [1] 3363
రెండవ బహుమతి : రు. 100 [1] 6489
మూడవ బహుమతి : రు. 50 [2] 0812 0586
నాల్గవ బహుమతి : రు. 20 [20] 0922 0968 0873 3896 1151 0899 0568 5204 3833 6798 3518 7031 0930 2788 5162 2165 7165 0818 2593 5276
అయిదవబహుమతి: రు. 10 [100] చివరిరెండునంఖ్యలు: [రెండుసెట్లు]:33, 24

2. సంజయ్ 38వ డ్రా :
ప్రత్యేక బహుమతి : రు. 2,000 [1] 8691
మొదటి బహుమతి : రు. 950 [1] 2829
రెండవ బహుమతి : రు. 100 [2] 7057 3264
మూడవ బహుమతి : రు. 50 [4] 6366 8292 5301 2937
నాల్గవ బహుమతి: రు. 20 [200] చివరి రెండు నంఖ్యలు : [రెండు సెట్లు]: 11,91
అయిదవబహుమతి: రు.10 [200] చివరి రెండునంఖ్యలు: [రెండు సెట్లు] 22,66

3. కళ్యాణి గ్రూప్ 33 వ డ్రా :
ప్రత్యేక బహుమతి : అంబాసిడర్ కార్ లేక రు. 30,000 [1] 7756 [మొదటి బహుమతి]
రెండవ బహుమతి : రు. 250 లేక ఆనన్ స్కైకిల్ [1] : 2973
మూడవ బహుమతి : డిలక్స్ బ్రిడ్ కేసులు [2] : 07574 05112
నాల్గవ బహుమతి : బ్రిడ్ కేస్ ఒక్కటి [20] మెంబర్లు:
08287 07623 10063 05993 03432
07974 06339 03847 04274 01659
04605 05767 09464 04644 04249
06468 05593 10022 06957 07019
అదవ బహుమతి: రు.11 [200] చివరిరెండునంఖ్యలు [రెండుసెట్లు] : 77,03

4. జయశ్రీ గ్రూప్ 27వ డ్రా.
మొదటి బహుమతి : రు. 950 [1] 23753
రెండవ బహుమతి : ఎయిర్ ఇండియా బ్రిడ్ కేసులు [2] 10193, 23505
మూడవ బహుమతి: రు. 10 [300] చివరిరెండునంఖ్యలు [రెండుసెట్లు]:54,33

5. శ్రీ లక్ష్మి గ్రూప్ 21వ డ్రా :
మొదటి బహుమతి : రు. 950 [1] 14574
బోనస్ బహుమతులు :
మొదటి బహుమతి : రు. 200 [1] 28978
రెండవ బహుమతి : రు. 10 [200] చివరి రెండు నంఖ్యలు [ఒక సెట్టు] 28
మూడవ బహుమతి : రు. 5 [400] చివర రెండు నంఖ్యలు [రెండు సెట్లు] 21, 85

6. స్వామి అయ్యప్ప గ్రూప్ 14వ డ్రా :
మొదటి బహుమతి : రు. 999 [1] 34728
రెండవ బహుమతి : రు. 100 [1] 32419
మూడవ బహుమతి: రు.10 [500] చివరిరెండునంఖ్యలు[రెండుసీట్లు] : 82,19

7. నువేగా రెండవ స్కీము 24వ డ్రా : ప్రైజు వచ్చిన నెం. 295.
బహుమతులు గెలుపొందిన వారందరికి మా అభినందనలు. బహుమతి రావి వందా దారులు తదుపరి డ్రాలో అదృష్టము రావమ్మును.
తదుపరి డ్రా 17—1—1980వ తేదీన రాజమండ్రి వద్ద జరుగును.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో.

ఎన్నికలలో - ఎందరో మహానుభావులు

జామ్‌నగర్, డిసెంబరు 22 : ఎన్నికలలో పోటీ చేయడానికి ఎవరికి కారణాలు వారికుంటాయి. కుష్ఠిక గ్రామరత్నాన్ని స్థాపించి, దేశాన్ని మహోన్నతంగా భవిష్యత్తు వైపు తీసుకు పోవడం కోసం కొందరు పోటీ చేస్తారు. గాంధి మహాత్ముడిమాట కాం—గ్రామరాజ్య వృద్ధి ద్వారా దేశ సౌభాగ్య సాధన,—నిజం చేయడంకోసం మరికొందరు పోటీకి దిగుతారు.

కాని ఇక్కడ ఒక వెర్రి మనిషి తన భార్యకు ఇందిరా కాంగ్రెస్ పార్టీటిక్కెట్ ఇవ్వనందుకు కసితీరుడై పోటీకి దిగాడు.

ఆయన పేరు శ్రీ మొహాబాయ్ మదాం. ఆయన ఒకప్పుడు శ్రీమతి ఇందిరాగాంధికి గట్టి మద్దతుదారు. కాని తన భార్యకు ఇందిరా కాంగ్రెస్ టిక్కెట్ లభించక పోవడంతో "ఇండియన్ డెమోక్రాటిక్ కాంగ్రెస్" పేరిట జిల్లా స్థాయి పార్టీని ఏర్పాటుచేసి, దాని ప్రతినిధిగా పోటీలో దిగాడు.

తాను జాదూగాడినని చెప్పుకోవడానికి ఆయన వెనుకాడడం లేదు. "అందరూ జాదూగాళ్లకి మళ్లేనే నేను కూడా విజాయితమవుతా"ని ఆయన పోటీదారులకు చెబుతున్నారు.

'పట్టువదలని....'

కర్నాటకలో మరో వెర్రి మనిషి ఉన్నాడు. ఆయన ఎన్నో సార్లు ఎన్నికలలో పోటీ చేశాడు. అన్ని సార్లూ వోడిపోయాడు. అయినా ఆయన పట్టు వదల్లేదు.

ఆయన పేరు పాల్కెట్టప్ప [సిట్టు పార్టీ] కంగన్నాయిడు. మొత్తం ఇరవయి ఎనిమిది సార్లు ఆయన ఎన్నికలలో పోటీ చేశాడు. కిందటి సంవత్సరం చిక్‌మగళూరు ఉపఎన్నికలలో శ్రీమతిగాంధికి పోటీ చేసిన ఇరవయి ఎనిమిదిమందిలో ఆయన కూడా ఉన్నాడు.

చిక్‌మగళూరులో పోటీలో పాల్గొనడం నుంచి విరమించుకుంటూనాని ఆయన అన్నాడు. ఒకప్పుడు ఆ మాట ఎంతోమందికి చెప్పి చివరకు రంగరాజాయన్ పూరీగా మారాడు. సత్యమం ప్రజలకు సాధ్యం సాధ్యం కాదనుకుంటే కొత్తదారి చూపిస్తారు.

తమిళనాడుకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా చిక్‌మగళూరు, కార్వార్, కన్నిగ కిరు భూమ్, మాండ్య నియోజక వర్గాలకు పోటీ పడ్డారు.

తుమూర మంగళం

పదేపదే పరాజయం

ఇందిరా ఎ.ఐ.సి.సి. సభ్యురాలు శ్రీమతి కళ్యాణి తుమూరుమంగళం ఇందిరా కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసినట్లు పత్రికలకు ప్రకటించారు. వ్యక్తులకు సిద్ధాంతపరమైన విధానాలను పరిరక్షించడం "మోరాల్" అనుగుణమైనట్లు, అవి తమ ప్రజలలో తెస్తారు. అంటే గాక తాను పోటీయారాలుగా పార్టీ అభ్యర్థి అభ్యర్థిత్వానికి పార్టీ ఆ విషయం గుర్తించలేదు అని అరోపించారు. పార్టీలో తాను ఏ మూలకీ చెందక పోవడమే దానికి కారణమని అని అది ప్రకటించారు.

నాయకులందరూ అంతరక్ష

మధ్యప్రదేశ్‌లో రాజకీయ నాయకులను అత్యాశ యుగాలు కలిగిస్తున్నందున వ్యక్తి ఆ నాయకులు ప్రజలకు కలిగిన కానికి ఉద్రేకాలను తీవ్ర అరం చేస్తారు.

పార్టీకు వీలుపడక బర్త పోటీ

బాంబాయ్, డిసెంబరు 22 : బాంబాయ్ నియోజకవర్గంనుండి పోటీచేయడానికి తమభార్యకు కాంగ్రెసు (ఐ) టిక్కెటు లభించకపోవడంతో కోపం వచ్చిన భర్త తానే ఒక పార్టీని స్థాపించి, ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు.

శ్రీ ఫెలూభాయ్ మాదాం ఇది వరలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అడుగుజాడల్లో నడిచేవాడు. అయితే తన భార్యకు కాంగ్రెస్ (ఐ) టిక్కెటు రాకపోవడంతో ఆయనకు ఆగ్రహం కలిగింది. దానితో ఆయన 'ఇండియన్ డెమోక్రాటిక్ కాంగ్రెస్' అనే, జిల్లా స్థాయి పార్టీని ఏర్పాటు చేసి దాని ప్రతినిధిగా పోటీచేస్తున్నారు.

శ్రీ మాదాం జాదూగాడు. ఆ విషయాన్ని ఆయన దాచడం లేదు. "నేను అందరి జాదూగాడు మాదిరిగానే నిజాయితీ కలవాడని అని ఆయన తన వోటర్లకు చెబుతున్నాడు.

శకుంతలాదేవి పోటీ నుండి తప్పుకునే సూచన

హైదరాబాదు, డిసెంబరు 22: మెదక్ నియోజక వర్గం నుండి శ్రీమతి గాంధిపై ఇండిపెండెంటుగా పోటీ చేయడానికి నామినేషన్ దాఖలు చేసిన ప్రఖ్యాత గణితశాస్త్రజ్ఞురాలు శ్రీమతి శకుంతలాదేవి జనతా పార్టీ అభ్యర్థి శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డికి అనుకూలంగా పోటీనుండి విరమించాలని ఆలోచిస్తున్నారు.

మెదక్‌లో శ్రీమతి శకుంతలాదేవితో పర్యటన జరిపిన పిమ్మట జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ ఈ విషయాన్ని ప్రకటించారు.

ఆదాయపుపన్ను ఉద్యోగుల కోర్కెల దినం

చిత్తూరు, డిసెంబరు 22: చిత్తూరు, తిరుపతి పట్టణాలలోని ఆదాయపు పన్ను ఉద్యోగులు కోర్కెల దినం జరిపారు. బాలాకాలంగా అపరిష్కృతంగా వున్న తమ కోర్కెల విషయంలో కేంద్ర ప్రభుత్వం వైఖరికి అధికారణంగా ఉద్యోగులు కోర్కెల దినం పాటించారు.

8.33 శాతం బోనస్ చెల్లించాలని, కంటెంజెంట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధంచేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

పెద్దఎత్తున తిరుగుబాటుదారులు, స్నేహపూర్వక పోటీలు

న్యూఢిల్లీ, డిసెంబరు 22: వచ్చేనెల జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో చెప్పుకోదగ్గ ఒక విశేషం ఏమిటంటే ఈసారి తిరుగుబాటు అభ్యర్థులు అధిక సంఖ్యలో పోటీ చేస్తున్నారు. మిత్ర పక్షాల మధ్య స్నేహపూర్వకమైన పోటీలు జరగడం అనే కొత్త సిద్ధాంతాని ఈ ఎన్నికలు ప్రవేశపెట్టాయి.

ఇంతవరకు లభించిన సమాచారానిబట్టి తొమ్మిది రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలో పార్టీ అధికార అభ్యర్థులపై 56 మంది తిరుగుబాటు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరుగాక మూడు రాష్ట్రాలలో స్నేహం పోటీలు చేస్తున్న వారు 47 మంది ఉన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో 21 మంది తిరుగుబాటుదారులు, 32 మంది స్నేహం పోటీదారులు పోటీ చేస్తున్నారు. వీరు అన్ని రాష్ట్రాలలోకి ఉత్తరప్రదేశ్‌లోనే ఎక్కువగా ఉన్నారు.

పార్టీలవారీగా ఎన్నికల రంగంలో ఉన్న తిరుగుబాటు దారుల సంఖ్య ఇలా ఉన్నది:— కాంగ్రెస్ (ఐ)—22, జనతా (ఎస్)—21, జనతా పార్టీ—10, కాంగ్రెస్ (యు) 2, రిపబ్లికన్ పార్టీ (ఖోబ్రగడె)—1.

తిరుగుబాటుదారులలో ప్రముఖుడు శ్రీ షిజ నోలాల్ సోన్కేవా. ఈయన రద్దయిన లోక్‌సభలో జనతా పార్టీ సభ్యుడు. ఇటీవలే కాంగ్రెస్ (ఐ) లో చేరారు. శ్రీ సోనేవా ఇప్పుడు ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నారు.

జనతా తిరుగుబాటుదారులలో లఖిమ్‌పూర్ జిల్లా జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ కె. కె. నవమన్ ఉన్నారు. ఆయన లఖిగర్ నుండి కొత్తగా ఏర్పాటైన జనసంఘ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. జనతా అభ్యర్థి, శాసన సభ్యుడు శ్రీ సంగ్రామ్‌సింగ్‌పై ఈయన పోటీ చేస్తున్నారు.

ఈశాన్య బొంబాయి నియోజకవర్గంలో కాంగ్రెస్ (ఐ) లభించిన అభ్యర్థి శ్రీ జి.ఎస్. చేమూర్‌పై ముగ్గురు కాంగ్రెస్ (ఐ)తిరుగుబాటు దారులు పోటీ చేస్తున్నారు. వీరు మాజీ రాష్ట్ర మంత్రి డాక్టర్ టి. ఆర్. నరవనె, శ్రీ భాయ్‌లాల్ పాటిల్, కార్మిక నాయకుడు, మాజీ శాసన సభ్యుడు డాక్టర్ దత్తా సమంత్. ఈ స్థానానికి జనతా అభ్యర్థిగా డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి పోటీ చేస్తున్నారు.

జనతా (ఎస్) తిరుగుబాటుదార్లలో చెప్పుకోదగిన వ్యక్తి శ్రీమతి కమలాప్రసాద్. ఆమె స్వర్గీయ జయప్రకాశ్ నారాయణ్ మరదలు. దక్షిణ మధ్య బొంబాయి నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్నారు. దక్షిణ బొంబాయి నియోజక వర్గం నుండి పోటీ చేయడానికి ఆమెకు పార్టీ టిక్కెటు ఇచ్చారు. కాని దక్షిణ మధ్య బొంబాయి నియోజక వర్గం నుండి పోటీ చేయడానికి ఆమె దక్షిణ బొంబాయి నియోజక వర్గం నుండి ఉప సంహరించుకున్నారు ఈ నియోజకవర్గంలో ఆమె జనతా (ఎస్) అధికార అభ్యర్థిని ఎదురు కొంటున్నారు.

మహారాష్ట్రలో మొత్తం 10 మంది తిరుగుబాటు దార్లు ఉన్నారు. వీరు కాంగ్రెస్ (ఐ)— 4, జనతా—3, జనతా (ఎస్) కాంగ్రెస్ (యు) ఆర్. పి. ఐ. (కె)— తలా ఒకరు.

మహారాష్ట్రలోని 18 నియోజక వర్గాలలో కాంగ్రెసు (యు), జనతా పార్టీలు ఒకరి అభ్యర్థికి ఒకరు మద్దతు ఇస్తారు. కాని మరో 14 నియోజకవర్గాలలో రెండు పార్టీల మధ్య పోటీ ఉంటుంది. దీనికితోడు ఇంకో 11 నియోజకవర్గాలలో రెండు పార్టీలు వారి ప్రభ్యర్థులకు మద్దతు ఇస్తాయి.

రాజస్థాన్‌లో 18 మంది తిరుగుబాటు దారులు పోటీ చేస్తున్నారు. వారిలో ఒకరు శ్రీ లాల్‌జీ బాయ్. ఈయన రద్దయిన లోక్‌సభలో జనతా సభ్యుడు. ఈసారి ఆయనకు పార్టీ టిక్కెటు లభించ లేదు. పలంబర్ (షె. కు.) నియోజక వర్గం నుండి ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నారు.

ఆ రాష్ట్రంలో పార్టీలవారీగా తిరుగుబాటుదారుల సంఖ్య ఇలా ఉంది :— కాంగ్రెస్ (ఐ)— 4, జనతా (ఎస్)— 5, జనతా—1. నాలుగు నియోజక వర్గాలలో జనతా (ఎస్) కాంగ్రెసు (యు) మిత్ర పక్షాల మధ్య స్నేహపూర్వక పోటీలు జరుగుతున్నాయి.

కాంగ్రెస్ (యు) అభ్యర్థి శ్రీ రాజ బహదూర్, జనతా (ఎస్) అభ్యర్థి శ్రీ నాథీ సింగ్ (రాజ్య సభ సభ్యుడు) రద్దయిన లోక్ సభలో జనతా సభ్యుడు శ్రీ రాం కిషన్‌పై పోటీ చేస్తున్నారు.

ఇతర రాష్ట్రాలలో పార్టీల వారీగా తిరుగుబాటు దారుల సంఖ్య ఈవిధంగా ఉన్నది:— ఒరిస్సా— కాంగ్రెస్ (ఐ)—2, తమిళనాడు — కాంగ్రెస్ (ఐ), జనతా— తలా ఒకరు, కర్నాటక— కాంగ్రెస్ (ఐ)—2, గుజరాత్— జనతా, జనతా (ఎస్)— తలా ఒకరు.

తప్పక చూడండి!
విజయవాడ
శ్రీసరస్వతి లో
సమర్పణ
ఇంటింటి రామాయణం
కలర్
నిర్మాత: వి.కృష్ణంరాజు
దర్శకత్వం: బాపు-రమణ
ANNAPURNA

దైవభక్తికి, దివ్యశక్తికి సంఘర్షణ
భర్త నాస్తికుడు! భార్య పరమేశ్వరి భక్తురాలు!
మూఢనమ్మకాలు విపరీతమైన పోకడలు తలబడితే
అతి భార్య పాదాలపై శరణువేడింది—
—ఈ సంఘర్షణలో ఎవరు గెలుస్తారు?
శ్రీ వినాయక విజయము
లక్ష్మీ శ్రీలక్ష్మీ చిత్ర
కథ-దర్శకత్వం: దాసరి నారాయణరావు
విజయవాడ-శాంతి థియేటర్ మరియు అన్నపూర్ణ థియేటర్లలో మధ్యాహ్నం 11 గంటల ఆటలు


ప్రిల్డ్ రూపంలో లభించే
ఒకే ఒక మిశ్రమ ఎరువు
ఫిల్ 20:20
మన దేశంలో మొట్టమొదటిసారిగా మిశ్రమ ఎరువును ప్రిల్డ్ రూపంలో తయారుచేసి రైతులకు అందజేస్తున్నారు. అదే రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (భారత ప్రభుత్వయాజమాన్యసంస్థ) తయారు చేస్తున్న సుఫల ఫిల్ 20:20 మిశ్రమ ఎరువు. ఈ ఎరువు వల్ల ఎన్నో లాభాలున్నందువలన ఇది పెరు ఎంతో పేరు సంపాదించింది.
— ప్రిల్డ్ రూపంలో ఉన్నందువలన అవసరమైన పరిమాణంలో సత్రజని, ఫాస్ఫరసు ఇందులో వున్నాయి. భూసారాన్ని ఎక్కువ చేసేటందుకు ఉపయోగపడే కాల్షియం, మెగ్నీషియం, సల్ఫరు కూడా తగుపాళ్ళలో వున్నాయి.
— సుఫల ఫిల్ 20:20 ఏ పాలంలో నైనా వేయవచ్చు. ఏ పంటకైనా వాడవచ్చు- వరి, పసుపు, పొగాకు, జొన్న, మిరప, పళ్ళు, కూరగాయలు తదితర వాణిజ్య పంటలు ఏవయినా సరే.
— ఈ ఎరువులలో కత్తిజరుగుతుందనే భయం అక్కర లేదు. ఎందువలననగా ప్రిల్డ్ రూపంలో మారే ఎరువు తయారు కావడంలేదు. ఈ ప్రిల్స్ బూడిదరంగులో వుంటాయి.
— పంట పెరిగినంతకాలం అవసరమయ్యే పోషక పదార్థాలను ఈఎరువు ఇస్తుంది.
— గాలిలోని తేమను పీల్చుకొని గడ్డ కట్టుకుపోయి ముద్దగా తయారు కావడానికిగాని వీలులేకుండా ప్రతి ప్రిల్‌కి ఒక రకమైన పూతపూయబడుచున్నది.
ఆరోగ్యప్రదమైన పంటకు కావలసిన పదార్థాలన్నీ ఇందులో ఇమిడి వున్నాయి.
పొటాష్ అవసరమయ్యే పంటలకు సరిపోయే సుఫల 15 : 15 : 15 పంటకు కావలసినంత సత్రజనిని అందించే ఉజ్వల యూరియాను కూడా రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ తయారు చేస్తోంది. ఆర్. సి. ఎఫ్. భూసార పరీక్షలను కూడా చేస్తుంది.
వ్యవసాయ రంగానికి ఆర్. సి. ఎఫ్. అభివృద్ధికంగా సేవచేస్తూ రైతులు పుష్కలమైన పంటలను ప్రతిసారి పండించడానికి దోహదం చేస్తోంది.
సుఫల
SUPHALA
20:20:0
N·P·K
సిరి సంపదలకు నెలవు సుఫల ఎరువు
రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్ హైదరాబాద్ 500004
RCF
SUPHALA

శ్రీసరథి స్టూడియోస్
సీతారాముల్లు!
నిర్మాత: వోయినుబాబా దర్శకత్వం: ఆదిత్యప్రసాదరావు, పి.డి.శేఖర్
నాకు ఈ వూళ్ళో తెలిసినవాళ్ళ కలుగురు! బకాసురా, బకాసురా, కీచక, దుర్యోధనులు!
ఇళ్ళు ఎవరు? నాకు చెప్పిన్నట్టే!

అనుభవించి... దూరితే ఎలుకలు అందం
అహా... ఆహా... ఎంత అందంగా పడుకున్నావురాధా... ఇంక నేను ఆగలేను... పడుకోగానే వుప్పు... ఓ దుష్టట్లో దూరివున్నట్టి కొంపులు కాగితంలో చుట్టిన పూతరేకుల్లా వున్నయ్ హాయిగా, మెత్తగా, కుంపట్లా పెచ్చుగా రబ్బరులా వున్న బీ వొళ్ళు నిమురుతుంటే నా నరాలు పుబ్బిపోతున్నయ్... ఇవి పాదాలా కావు పాలు రూపంలో వున్న పాలకోవాలు, వీటికి నా ముద్దులు...
వుల్లిపాయ రాధా... నున్నగా వాక్సుమ్‌లు పాదాల
తప్పక చూడండి!